ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 11, జూన్ 2023 16 పేజీలు




## తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

2లో...



# తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్

-ఫ్రెండ్లీ పోలీసింగ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంతో ప్రజలకు మెరుగైన సేవలు

-షీ టీమ్, భరోసా సెంటర్ల ఏర్పాట్ల ద్వారా మహిళలకు భద్రత

-రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ్ అజయ్‌కుమార్, రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ





**ఖమ్మం, ప్రభాతవార్త :**
తెలంగాణ పోలీసింగ్ వ్యవస్థ దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ్మద్ మహమూద్ అలీ అన్నారు. ఖమ్మం పోలీసు కమీషనరేట్ రూరల్ డివిజన్ రఘునాధపాలెం మండల పరిధిలో 50 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ భవనాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌తో కలిసి, రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమ్మద్ అలీ ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహ్మద్ అలీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతిభద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గత తొమ్మిది ఏళ్లలో తెలంగాణ ప్రభుత్వం స్నేహపూర్వక పోలీసింగ్‌తో సహా పోలీసు శాఖలో అనేక సంస్కరణలను ప్రవేశపెట్టిందని కొనియాడారు. తెలంగాణ పోలీసులు అద్భుతమైన పనితీరుతో దేశంలో నెంబర్ వన్ పోలీసింగ్‌గా పేరు తెచ్చుకున్నారన్నారు. తెలంగాణ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించడం ద్వారా అనేక కేసులను చేదించగలుగుతున్నారని చెప్పారు. తెలంగాణలో మహిళల భద్రత అత్యంత ప్రాముఖ్యత ఇచ్చామని, వారి సమస్యలను పరిష్కరించడానికి, వారికి భద్రత కల్పించడానికి షీ టీమ్స్, భరోసా, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజలతో మెరుగైన సంబంధాలు ఏర్పరచుకుని వారి సమస్యలను పరిష్కరించడంలో విజయం సాధించారన్నారు. అనంతరం మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ.. రఘునాధపాలెం మండలం ఏర్పడిన తరువాత స్థానిక ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ఒకచోట మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ నిర్మించడం గర్వించదగ్గ ఆంశమని అన్నారు. గతంలో జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్నప్పటికి రోడ్లు, మంచినీటి సౌకర్యం లేక అభివృద్ధికి ఆమడదూరంలో ఉండే రఘునాధపాలెం మండలానికి గడిచిన తొమ్మిది ఏళ్లలో రూపురేఖల మార్చి పరిపూర్ణమైన అభివృద్ధి సాధించామని అన్నారు. ఇళ్ల పట్టాల కోసం గత 20 ఏళ్ళుగా ఎదురుచూస్తున్న పోలీస్ అమరవీరుల కుటుంబాలకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ గౌతమ్ చోరవతో 21 మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం సంతోషకరమైనదని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరిప్రియ, నగర మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కొండబాల కోటేశ్వరరావు, అడిషనల్ డీసీపీ లా, ఆర్డర్ సుభాష్ చంద్రబోస్, ట్రైనీ ఏఎస్పీ అవినాష్‌కుమార్, జెడ్పిటీసీ మాలోతూ ప్రియాంక, ఎంపీపీ భుక్యా గౌరీ, సర్పంచ్ గుడిపూడి శారధ, ఏసీపీ భాస్వారెడ్డి, సిఐ రాజిరెడ్డి, ఎస్సై రవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ పాలనలో గ్రామ స్వరాజ్యం

రూ.20లక్షలతో ప్రతి పంచాయతీకి పక్కాభవనం

కేంద్రం విస్మరించినా పల్లెలను కాపాడుకుంటున్న కేసీఆర్

రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి దయాకర్‌రావు



**నెల్లికుదురు (తొర్రూరు రూరల్), ప్రభాతవార్త**
సిఎం కేసీఆర్ పాలనాదక్షతతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పెర్కొన్నారు. మండలంలోని పెద్దమంగ్యతండా, కంతాయపాలెం గ్రామాల్లో ఒక్కో పంచాయతీకి రూ.20 నిధులు వెచ్చించి నిర్మించిన పంచాయతీ భవనాలను స్థానిక సర్పంచ్‌లు జాటోతు శారధరమేష్, నరెడ్ల శ్రీపాల్‌రెడ్డిలతో కలసి మంత్రి ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం తండాలను గ్రామపంచాయతీలుగా చేశారన్నారు. పల్లెల్లో మరింత మెరుగైన పాలన అందించేందుకు పంచాయతీలకు శాశ్వత పక్కా భవనాలు నిర్మిస్తుందని తెలిపారు. తెలంగాణలో పరిపాలన సౌలభ్యం కొసం మరో 23కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు పాలన మరింత చేరడానికి రాష్ట్రంలో 68మున్సిపాలిటిలు ఉండగా 142కి పెంచారని, మున్సిపల్ కార్పోరేషన్‌లు 6నుండి 13కి పెంచారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే బిఆర్ఎస్ పార్టీని అగ్రస్థానంలో నిలబెడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో రమేష్‌బాబు, ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, జెడ్పిఫ్లోర్‌లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, తహశీల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపిడివో సింగారపు కుమార్, ఎంపిటిసిలు పల్లె దేవమ్మ, బత్తుల మల్లమ్మ, పిఎసిఎస్ డైరెక్టర్ టికునాయక్, ఎంపివో గౌస్, ఎపివో పార్ధసారధి, జిబి భూదాత టికు, కిషన్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి నీరజ, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్, యాకేష్, ధర్మ, లింగ, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సుపరిపాలన దినోత్సవం

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన సూర్యాపేట రోడ్డులోని భ్రమరాంబ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, డీసీపీ సీతారాం హాజరుకాగా, జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ రాష్ట్రం ఆవిర్భావం తరువాత పరిపాలన సౌలభ్యం సులభతరం అయ్యిందని, త్వరితగతిన ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని, జిల్లాలోనూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పించిందని, జిల్లాలో నూతన కలెక్టరేట్ల భవనాల నిర్మాణం, ప్రజల సంక్షేమంకోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుపరుస్తుందన్నారు. భూసమస్యల పరిష్కారం, వ్యవసాయం, సాగు, తాగునీరు, వైద్య ఆరోగ్య, ప్రతిశాఖలో అనేక సంస్కరణలు చేపట్టి ప్రజలకు సులభంగా సేవలందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ సుపరిపాలన మరింత వేగంగా ప్రజలకు సేవలు అందించాలని కోరుతూ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య మాట్లాడుతూ సీఎం ఆలోచన విధానం ద్వారా ప్రభుత్వ శాఖలు ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం ప్రకారం సీఎం ధృఢ సంకల్పంతో రాష్ట్రం ఏర్పడిందని, జిల్లాస్థాయి వరకు సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లాగా విలయతాండవం చేసిందని తాగు,సాగునీరుకు అనేక ఇబ్బందులు పడాల్సి వచ్చిందని, సీఎం పరిపాలనలో ప్రతి ఇంటికి తాగునీరు, ప్రతి గుంటకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఉద్యోగులందరూ భాగస్వాములు కావాలని ప్రతీ పౌరునికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా పనిచేయాలని, సమస్య ఎక్కడ ఉందో గుర్తించి ఎవరిస్థాయిలో వారు సమస్యను పరిష్కరించాలని సూచించారు. అంతకుముందుగా తెలంగాణ సాంస్కృతిక సారథుల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పేరిణి సంతోష్ బృందంచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ప్రతిశాఖ నుంచి వారిప్రగతి నివేదికలు సమర్పించి ఫ్లెక్సీలు ప్రదర్శించారు. ఈ సుపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి ఇస్మాయిల్, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున,మార్కెట్ కమిటీ చైర్మన్‌లు బాల్దె సిద్దిలింగం, రాజు జిల్లాలోని అన్నిశాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి విశ్వగురువుగా వెలుగొందుతున్న భారత్

కేంద్ర ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధిశాఖ, కేంద్ర సహకారశాఖ మంత్రి బీఎల్.వర్మ

**పాలకుర్తి, జూన్ 10 ప్రభాతవార్త :**
భారత ప్రధాని నరేంద్రమోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు ప్రపంచదేశాలకే భారత్ విశ్వగురువుగా అవతరించిందని కేంద్ర ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖ, కేంద్ర సహకార శాఖ మంత్రి బీఎల్.వర్మ అన్నారు. నరేంద్రమోదీ పాలన పూర్తయి తొమ్మిదేళ్లు అవుతున్న సందర్భంగా మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలకేంద్రంలోని శివంగార్డెన్‌లో జరిగిన సంయుక్త మోర్చాల సమ్మేళనం సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా శ్రీసోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రం ఉచిత కరోనా నివారణ వాక్సిన్‌తోపాటు ఉచిత రేషన్ బియ్యం గ్రామపంచాయతీలకు నేరుగా నిధుల మంజూరు, దేశవ్యాప్త జాతీయ రహదారులు, కుటీర పరిశ్రమల స్థాపన, స్టార్టప్ ఇండియా, కిసాన్‌యోజన, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం ముద్రా లోన్‌లు, మహిళలకు, దళితులకు బీసీలకు, ఇబీసీ కులాలకు ఎంప్లాయ్ మెంట్‌జనరేషన్ యోజన వంటి సుమారు 143పథకాలతో ప్రజల్లో మమేకమై పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, మానుకోట జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, పెదగాని సోమయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, కోటేశ్వర్‌కుమార్, ఝాన్సీ, సృజన్, జి.నరేందర్ పాల్గొన్నారు.

# పండితాపురంలో వైభవంగా ప్రతిష్ట మహోత్సవం

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ,ఎమ్మెల్సీ తాతా మధు- భక్తులు,గ్రామస్తులతో కిటకిటలాడిన పండితాపురం- వేలాది మందికి అన్నదానం

కామేపల్లి, జూన్ 10 (ప్రభాతవార్త): కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో శ్రీ గణపతి, సరస్వతి హనుమంత్ లక్ష్మణ సీతా సమేత రామచంద్రస్వామి ఆలయ జీవధ్వజ, శిఖర, నాభిశిల (బొడ్రాయి), ముత్యాలమ్మ విగ్రహముల స్థిరయంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. పండితాపురం, కొమ్మినేపల్లి





గ్రామస్తులు సాంప్రదాయ బద్ధంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. వేడుకల్లో ఇల్లందు శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్, ఎమ్మెల్సీ తాతా మధు, కొండబాల కోటేశ్వరావు ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు నిర్వహించారు. పండితాపురం భక్తులు, గ్రామస్తులతో కిటకిటలాడి పోయింది. కోలాహలంతోపాటు ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. వైభవంగా జరిగిన ఈ మహోత్సవంలో సర్పంచ్ మూడు దుర్గా జ్యోతి, ఎంపీటీసీ బోడేపూడి అనురాధ, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, కామేపల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, ఇల్లందు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలమద్ది రవి, జిల్లా నాయకులు మూడు కృష్ణప్రసాద్, ఉప సర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, ఇల్లందు 1వ వార్డు కౌన్సిలర్ వార రవి, జాస్తిపల్లి ఉప సర్పంచ్ బత్తుల





పుల్లయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ పక్షాల శ్రేణులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహోత్సవ కమిటీ వేలాది మందికి అన్నదానం చేయడం జరిగింది.

## నేరాలు-దారుణాలు

## డైరెక్టర్ (పా)ను కలిసిన మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



కొత్తగూడెం, జూన్ 10 - (ప్రభాతవార్త): సింగరేణి సంస్థ వ్యాప్తంగా ఉన్న మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆర్గనైజేషన్ రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా డైరెక్టర్ (పా) బలరాం ను మరానయద పూర్వకంగా కలిశారు. అనంతరం రిజిస్ట్రేషన్ పత్రాన్ని అందించారు. సోషల్ వెల్ఫేర్, హక్కుల పరిరక్షణ, సాధన కోసం స్థాపించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, బాజీ సైదా, ఎండీ ఆసిఫ్, ఎస్డీ నాసర్ పాషా, గౌస్, ఎండీ సత్తార్ పాషా, హుమాయున్, ఎండఈ గౌస్, షకీల్, అక్బర్ పాషా, ఎండీ అశ్వక్, యాకూబ్, మహబూబ్ పాషా, అన్వర్‌పాషా, బాజీపాషా, హనీఫ్, సయ్యద్, సాబీర్, మున్వర్, అజీజ్, సర్వర్ పాషా, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణ వర్ణమైన కొత్తగూడెం

- నేడు సీపీఐ ప్రజాగర్జన - హాజరుకానున్న రాజా, నారాయణ, పువ్వాడ



కొత్తగూడెం, జూన్ 10 - (ప్రభాతవార్త): కొత్తగూడెం పట్టణం అరుణ వర్ణాన్ని పులుముకుంది. ఎటు చూసినా ఎర్రజెండాల రెపరెపలే కనిపిస్తున్నాయి. భారీ ఫ్లెక్సీలు తోరణాలు కటౌట్లతో పట్టణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. సీపీఐ



ఆధ్వర్యంలో ఆదివారం ప్రజాగర్జన బహిరంగ సభ జరగనుంది. లక్ష మంది సమీకరణ లక్ష్యంగా సాగుతున్న సభకు అన్ని ఏర్పాట్లు చేశారు. నెల రోజుల పాటు విస్తృత ప్రచారం చేశారు. కొత్తగూడెం ప్రధాన కోణాలను జెండాఉల తోరణాలతో తీరినచదిద్దారు. ప్రకారం స్టేడియంలో భారీ వేదిక ఏర్పాటు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ బహిరంగ సభకు జాతీయ కార్యదర్శి డి. రాజాతో పాటు సీపీఐ జాతీయ నాయకులు నారాయణ, హాజీజ్ పాషా, చాడా వెంకటరెడ్డి, కూనంనేని సాంబశివరావు, పువ్వాడ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకటరెడ్డి, వాసిరెడ్డి సీతారామయ్య, గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్‌రావు, మిమిక్రీ రమేష్‌తో పాటు పలువురు హాజరుకానున్నారు.

## వెంకిర్యాల గ్రామంలో అన్నదానం

బీబీనగర్, జూన్ 10 (ప్రభాతవార్త): వెంకిర్యాల గ్రామంలోని శ్రీశ్రీశ్రీ మూల విరాట్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి శనివారం అన్నప్రసాద వితరణకు స్వామివారి గోపురం, విమానగోపురం నిర్మాణాల కోసం రూ.50,116లను హైద్రాబాద్‌కు చెందిన మల్లేల సునంద, మల్లెల సాయి చైతన్య, రాఘవ సిద్దార్థ, విద్యా భవాణి, సహస్ర దీపిక ధనవి, మిషిత తదితరులున్నారు.

## సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన తమ్మినేని వీరభద్రం



వైరా, జూన్10, (ప్రభాతవార్త): సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ కుటుంబాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పరామర్శించారు. వైరా మండలం కొష్టాల గ్రామానికి చెందిన సుంకర సుధాకర్‌కు 43 రోజుల క్రితం రోడ్డు ప్రమాదం వలన కాలుకు ఆపరేషన్ చేసి రాడ్డు వేయడంతో ఇంట్లో ఐకిత్స పొందుతున్నాడు. ఇంతలోనే అతని పెద్ద కుమారుడు పార్టీ సానుభూతిపరులు సుంకర శ్రీహర్షం(29) గత బుధవారం అర్ధరాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మాత్తుగా మరణించారు. శనివారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా కారు సెల్ఫ్ డ్రైవింగ్‌చేసుకుంటూ వైరా మండలం కొష్టాల గ్రామంలోని సుంకర సుధాకర్ ఇంటికి వచ్చి తీవ్ర మనోవేదనలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు. సంఘటనలు జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. సుంకర సుధాకర్‌కు వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సుంకర ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం ఏర్పాట్ల పరిశీలన

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 14 నిర్వహించ తలపెట్టిన వైద్య ఆరోగ్య శాఖ దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన నిమిత్తమై డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యూకేషన్ డాక్టర్ రమేష్‌రెడ్డి ఎంజిఎం హాస్పిటల్ నందు జిల్లా డీఎంహెచ్వఒలు సూపరిండెంట్, వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించి సమావేశంలో వారికి ఆరోగ్య దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించుటకు పలు సూచనలతో దిశా నిర్దేశము చేసారు. అనంతరము ఎంజీఎం ఆసుపత్రి వార్డులు, రోగులని అందుతున్న సౌకర్యాలపై చికిత్స పొందుతున్న పేషంట్లతో నేరుగా మాట్లాడి తెలుసుకుని వారికి అందుతున్న భోజనము తనికీ చేస్తు వారికి అందుతున్న ఆహారాన్ని ఆయన తనకు వడ్డించుకుని అక్కడే తిని రుచి చూసారు. ముఖ్యంగా భోజనం మెనులో పెరుగుపై అసంతృప్తి, పండ్లు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మెస్ కాంట్రాక్టర్ తనకు ఇబ్బందులకు కలిగిస్తున్న అధికారులు, నిత్యవసర సరుకులు కొనుగోలు విషయంలో డైటిషియన్ అధికారి తలదూర్చుతూ ఆయన చెప్పిన చోటే కొనుగోలు చేయాలని మిస్ కాంట్రాక్టర్లు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయంలో సదరు కాంట్రాక్టర్, అధికారులు డీఎంఈని కలిసి ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## యాదవ సంఘం భవనానికి భూమి పూజ

బీబీనగర్, జూన్ 10 (ప్రభాతవార్త): బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ గ్రామంలో యాదవుల సంఘం భవనానికి భూమిపూజా కార్యక్రమాన్ని శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఉప సర్పంచు రాపాక జంగయ్య, యాదవ సంఘం నాయకులు దండెబోయిన స్వామి, మాజీ సర్పంచులు ఆల్వ సత్తిరెడ్డి, మంచాల యాదగిరి, గన్నెబోయిన సత్యనారాయణ, సుమన్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు మాధవి బాలరాజు, రాజేశ్వరీ, నాగమని, దుర్గయ్య, ఎల్లయ్య, చంద్రయ్య, స్వామి, పాండు, మల్లయ్య, నర్సింహా, మల్లేశం, దనిరాజు, మల్లేశం, సత్తయ్య, ముత్తయ్య తదితరులున్నారు.

## చౌటుప్పల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తాం

చౌటుప్పల్, జూన్ 10 (ప్రభాతవార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీలో అన్ని వార్డుల్లో ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు అధిక నిధులు కేటాయించడం జరిగిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. స్థానిక 11 వ వార్డులో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించారు. చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను పరిశీలించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశంగౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ బాలకృష్ణ, సుల్తాన్ రాజు, తాడూరి శిరీష పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, తిరందాసు ధనుంజయ్య, గోశిక రవి, సందగళ్ల నాగరాజు, పోలోజు శ్రీనివాసాచారి,

## కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



తల్లాడ, జూన్ 10, (ప్రభాతవార్త): వికలాంగులకు రూ. 1000లు పెన్షన్ పెంచటం పట్ల తల్లాడలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వికలాంగుల సంఘం అధ్యక్షుడు మోదుగు కృష్ణ, ఉపాధ్యక్షురాలు అన్నెం సీతమ్మ ఆధ్వర్యంలో సీఎం చిత్రపటంతో పాటు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మోదుగు ఆశీర్వాదం, తేళ్ళపుట్ట ఏసు, జయమ్మ, తేళ్ళూరి నారాయణ, జక్కుల ఉప్పల తదితరులు పాల్గొన్నారు




## అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇవ్వాలి

**-సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



అర్హులైన పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేయాలని సీపీయం పార్టీ భద్రాచలం నియోజకవర్గ కో.కన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలంలో సీపీయం పార్టీ జోన్ జనరల్ బాడీ సమావేశం యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన శనివారం ములకపాడు జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. అర్హులైన వాళ్ళకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు కట్టించి ఇవ్వాలని, సొంత స్థలం ఉన్న వారికి ఇండ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ప్రభుత్వం మంజూరు చేయాలని, కొత్త రేషన్, పెన్షన్‌లు ప్రభుత్వం మంజూరు చేయాలని, నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్సా చిలకమ్మ, మర్మం చంద్రయ్య, వై.శ్రీనుబాబు, మర్మం చంద్రక్క, కాక కృష్ణ, బర్రి నర్సింహారావు, చుక్కా గణేష్‌రెడ్డి, బైరెడ్డి సతీష్, ఎస్కే మహ్మద్‌హుస్సేన్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తలపెట్టిన పీపుల్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేశారు. అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీలోని రోగులకు పాలు, పండ్లను పంపినీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంకా శ్రీనివాసరావు మాట్లాడుతూ ... సీఎల్పీ నేత భట్టి చేపట్టిన పీపుల్స్‌మార్చ్‌కు అనూహ్య స్పందన వచ్చిందని, టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు ఎండగడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బైరెడ్డి సీతారామారావు, దర్శి సాంబశివరావు, అన్నెం నారాయణమూర్తి, లంకా శివకుమార్, కనుబుద్ధి దేవా, సోడి చంటి, జిలకర వెంకటేశ్వర్లు, కొర్సా రాఘవ, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# తలసేమియా నివారణకు కలెక్టర్ సహకారం అభినందనీయం

**-జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఐఆర్‌సీఎస్ జిల్లా కన్వీనర్ డా.ఎస్.ఎల్.కాంతారావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*




భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో, గిరిజనులలో తలసేమియా, సికిల్‌సెల్ అనేమియా రక్తహీనత వ్యాధి ఎక్కువగా ఉన్నదని ఈ వ్యాధి నివారణకు, చికిత్స కొరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) భద్రాచలం సభ్యులు 20 పడకల తలసేమియా, సికిల్‌సెల్ అనేమియా వార్డును బ్లడ్ బ్యాంకులోని భాగంగా నిర్మాణించాలని ప్రతిపాదించారు. ఈ భవన నిర్మాణం కొరకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశశ్రీట్టి సానుకూలంగా స్పందించి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళ్‌సైసౌందరరాజన్‌కు ప్రతిపాదనలు సమర్పించగా వారు మార్చి 22న రూ.20లక్షలు రెండు దఫాలుగా ప్రస్తుతం రూ.26లక్షలు పూర్తిగా రూ.46లక్షలను గిరిజన సంక్షేమం కొరకు విడుదల చేశారని ఈ భవన నిర్మాణమును వెంటనే పూర్తి చేసి ఆరోగ్య శ్రీ పథకంలో జతపరిచి సికిల్‌సెల్ అనీమియా, తలసేమియా రక్తహీనత వ్యాధి గ్రస్తులకు ఉచితంగా మందులు ఏర్పాటు చేసి స్థానికంగా వైద్య సౌకర్యాలు విస్తృత పరుస్తామని జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యవర్గం జిల్లా కలెక్టర్‌ను కలిసి వారికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, వై.భానుప్రసాద్, వై.కామేశ్వరరావు, ఆరుద్ర సత్యనారాయణ, రవి, బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదవించాలి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



ఏజెన్సీలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూపా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘం డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూపా నాగేశ్వరరావు మాట్లాడుతూ .. ఏజెన్సీలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రభుత్వ జీతం తీసుకుని తమ పిల్లల్ని ప్రైవేటు పాఠశాలల్లో చదివించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్లో పిల్లల్ని చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టగా ఉద్యోగులు మాత్రం ప్రైవేటు పాఠశాలల వైపు చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఈకార్యక్రమంలో కే.మురళీ, నరేష్, భద్రయ్య, విజయరాం, గుర్రం రమేష్, కణితి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా జిల్లా పర్యటనను విజయవంతం చేయండి

**-ఖమ్మం సభకు కార్యకర్తలు తరలిరావాలి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



కేంద్ర హోం శాఖ మంత్రి ఈ నెల 15వ తేదీన చేస్తున్న ఖమ్మం పర్యటనను విజయవంతం చేయాలని బిజేపీ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి జెట్టి వెంకటరాజు, మండలం అధ్యక్షుడు తెల్లం శేఖర్‌లు కార్యకర్తలు పిలుపునిచ్చారు. బిజేపీ మండల కమిటీ సమావేశం డబ్ల్యూ.ఎల్.రేగుబల్లిలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు దుమ్ముగూడెం మండలం నుండి భారీ సంఖ్యలో బిజేపీ కార్యకర్తలు, అబిమానులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్సం వసంతరావు, కిసాన్ మోర్చా అధ్యక్షులు తెల్లం చలపతి, యువ మోర్చా అధ్యక్షుడు పూనెం ఏడుకొండలు, నాయకులు కొర్సా కామయ్య, కొర్సా రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సత్యవతిరాథోడ్‌కు జీసీసీ కాంట్రాక్టు ఉద్యోగుల వినతి

*భద్రాచలం ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ నందు పనిచేయుచున్న కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు మంత్రి వినతిపత్రం సమర్పించారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించి క్రమబద్ధీకరణకు తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు బి.దిపాలాల్, వివిధ డివిజన్ల నుండి వచ్చిన కాంట్రాక్టు ఉద్యోగులు, సతీష్‌కుమార్, పానుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన సీఐ అబ్బయ్య....

**- అరగంటలోనే పోగొట్టుకున్న మొబైల్‌ను తెప్పించిన సీఐ**

*కొత్తగూడెం క్రైం, జూన్ 10 - ప్రభాతవార్త:*

రాత్రి సమయంలో తమకు సహాయం చేయాలని పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన మహిళకు త్రీటౌన్ సీఐ అబ్బయ్య అండగా నిలిచారు. తాను పోగొట్టుకున్న మొబైల్‌ను కేవలం అరగంటలోనే తెప్పించి ఆ మహిళకు అందించారు. ఇది విన్న పట్టణ ప్రజలు, పలువురు సీఐని అభినందనలతో ముంచెత్తుతున్నారు... ఇందుకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి... కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని జీఆర్‌బస్తీకి చెందిన వి. భవాని తన ఇద్దరు కుమార్తెలు, కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయంలో రైతుబజార్ నుంచి ప్రభుత్వ ఆస్పత్రికి ఆటోలో వెళ్లారు. ఆటో దిగిన తర్వాత తన మొబైల్‌ను ఆటోలో మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. తీరా ఇంటికి వెళ్లిన తర్వాత చూసుకుంటే మొబైల్ కనిపించలేదు. దీంతో కంగారుపడిన భవాని తన ఇద్దరు కుమార్తెలను తీసుకొని కొత్తగూడెం త్రీటౌన్‌కు రాత్రి 9.30 గంటలకు వచ్చింది. సీఐ అబ్బయ్యను కలిసి జరిగిన విషయాన్ని తెలియజేసింది. దీంతో స్పందించిన సీఐ అబ్బయ్య వెంటనే మొబైల్ సిగ్నల్స్‌ను ట్రేస్ చేసి కేవలం అరగంటలోనే ఆ మొబైల్‌ను తెప్పించి సదరు మహిళకు అందజేశారు. దీంతో సదరు మహిళ సీఐకి కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్నామని, తమ వస్తువు పోగొట్టుకున్నామని పోలీస్ స్టేషన్‌కు వచ్చే మహిళల పట్ల చులకనగా కాకుండా ఎంతో మర్యాదగా నడుచుకుంటూ వారి సమస్యలను ఓపిగ్గా విని వెంటనే పరిష్కరిస్తున్న సీఐ అబ్బయ్యను పలువురు అభినందిస్తున్నారు.

# లోక్ అదాలత్‌లో 966కేసులు పరిష్కారం

## -రూ.2.38లక్షల జరిమానాలు విధింపు

మధిర,జూన్10(ప్రభాతవార్త)

మధిర జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు అదనపుజడ్జి కోర్టు ల పరిధిలో శనివారం నిర్వహించిన జాతీయలోక్‌అదాలత్ కార్యక్రమం లో 966 కేసులు పరిష్కారం అయ్యాయి. ప్రధాన కోర్టు పరిధిలో 13క్రిమినల్,15ఎక్సైజ్, ఎస్టీసి కేసులు379 పరిష్కారం అయ్యాయి. వీటిలో రూ.1.02,500లను జరిమానాలుగా విధించారు. అలాగే అదనపు జూ.సి.జడ్జి కోర్టు పరిధిలో 45క్రిమినల్,9 ఎక్సైజ్,ఎస్టీసి కేసులు505 పరిష్కారం కాగా,వీటిలో రూ.1.35,500లను జరిమానాలుగా జడ్జి టి.కార్తీక్‌రెడ్డి విధించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో జడ్జిమాట్లాడుతూ సమాజంలో స్నేహపూర్వకంగా జీవించేందుకు రాజీమార్గం దోహదపడుతుందన్నారు. కక్షిదారులు చిన్నచిన్న



వివాదాలతో మానసికంగా ఇబ్బందులు పడకుండా ఇరుపక్షాలు రాజీచేసుకోవడం ద్వారా సుహృద్భావపరిస్థితులను కల్పించుకోవడం ద్వారా సాన్నిహిత్యంతో మెలగవచ్చునన్నారు. వ్యక్తిగత అహానికి పోకుండా కోర్టుల పరిధిలో రాజీకుదర్చుకునేందుకు వీలుగా ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు దృష్టిసారించాలన్నారు. లోక్ అదాలత్‌ను విజయవంతం చేయడంలో కృషిచేసిన బార్ న్యాయవాదులకు, పోలీస్‌శాఖ యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఈకార్యక్రమంలో బార్ అధ్యక్షుడు బోజెడ్లపుల్లారావు, పబ్లిక్‌ప్రాసిక్యూటర్లు నాగలక్ష్మి,భద్రయ్య, పోతులకృష్ణారావు ,మధిర సిఐ ఓ.మురళి, కోర్టు పిసిలు, న్యాయవాదులు వాసంశెట్టికోటేశ్వరరావు, నంబూరిజనార్ధన్‌రావు, టి.వెంకట్రావ్, కట్టాపూర్ణ చందర్‌రావు, కె.విజయ్‌కుమార్,జింకలరమేష్, పి.శ్రీనివాస్‌లతో పాటు కోర్టు సిబ్బంది బి.వెంకన్న,బి.హనీషా,సుధాకర్,ఎస్.దివిశరత్, భావన,సరయు,వెంకటేశ్వర్లు, అనంతశర్మ తదితరులు పాల్గొన్నారు.




## మధిర తహశీల్దార్‌గా జి.కృష్ణ

మధిర,జూన్10(ప్రభాతవార్త)



మధిర మండల తహశీల్దార్‌గా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జి.కృష్ణను నియమిస్తూ జిల్లా కలెక్టర్ విపిగౌతమ్ శనివారం ఉత్తర్వులు జారీ చేసారు. గత కొంతకాలంగా మధిర తహశీల్దార్‌గా నాయబ్ తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్(ఎఫ్ఎసి)గా విధులు నిర్వహిస్తున్నారు. తక్షణమే అమలయ్యే విధంగా ఇచ్చిన పోస్టింగ్ ఆదేశాల మేరకు జి.కృష్ణ శనివారం తహశీల్దార్‌గా బాధ్యతలను చేపట్టారు. నాయబ్ తహశీల్దార్ రాజేష్‌తో పాటు కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

# భూ క్రయ విక్రయాలు పాదర్శకంగా జరిగేందుకు ధరణీ పోర్టల్ దోహదం

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ధరణి పోర్టల్ ఆవిష్కరణ నూతన రెవెన్యూ చట్టం అమలుతో పాటు వ్యవసాయ భూ క్రయ విక్రయాలు పూర్తి పారదర్శకంగా జరిగేందుకు ప్రభుత్వం ధరణి పోర్టల్ సేవలు అందుబాటులోకి



తేవడం జరిగిందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సుపరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని శనివారం శుభమస్తు కళ్యాణ మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎర్రుపాలెం మండలం అయ్యవారిగూడెం, జమలాపురం గ్రామలకు చెందిన రైతులకు భూమి హక్కు పట్టాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి భూ సమస్యలకు శాశ్వత పరిష్కార మారం దిశగా చేసిన ఆలోచన ఫలితమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ధరణి పోర్టల్ చక్కని పరిష్కా మారం అని, ధరణి పోర్టల్‌లో తీసుకువ్చన మార్పులతో భూ సమస్యలకు మార్గం సుగుమమయ్యిందన్నారు. గతంలో రిజిస్ట్రేషన్ ఆఫీసుల చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురయ్యేవారని, ఇప్పుడు ఒక్క



స్లాట్ బుక్ చేసుకుని క్రయ, విక్రయదారులు తహసిల్దారు కార్యాలయానికి వస్తే ఎటువంటి మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా సబ్ రిజిస్ట్రార్ అయినటువంటి తహసిల్దార్‌ను రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముగిం డాక్యుమెంట్ చేతికందించడం జరుగుతుందని, ఆదే రోజు మ్యుటేషన్ కూడా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామ సర్వే నెం.283, 284, 285, 286, 290, 291, 202లలో గ్రామ సముహి భూములు సాగు చేసుకుంటున్న వారికి ఎన్నో ఏళ్లుగా అవిష్కృతింగా ఉన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు మాట్లాడుతూ.. సుపరిపా లన ముఖ్యఉద్దేశ్యం పరిపాలన సౌలభ్యంను ప్రజలకు అందుబాటులోకి తేవడమేనని, ఆ దిశగా మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ధరణి పోర్టల్ ద్వారానే ఎన్నో ఎండ్లుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యకు నేడు పరిష్కారం మారం చూపి రైతులకు పట్టాలు అందించడం జరిగిందన్నారు. ఇది కేవలం ధరణి పోర్టల్ ద్వారానే సాధ్యమైందని ఆయన అన్నారు. సాగు చేసుకుంటూ ప్రభుత్వం అందించే లబ్దిని పొందలేక పోయేవారని, మీ సమస్యల శాశ్వత పరిష్కారానికి మారం సుగుమం చేసి నేడు మీకు హక్కు పత్రాలు అందించి అన్ని ప్రయోజనాలు సమకూరుతాయన్నారు. రైతుబంధు, రైతుభీమాతో పాటు బ్యాంకు రుణాలు కూడా మంజూరుకు మారం చూపడం జరిగిందన్నారు. రెవెన్యూ డివిజనల్ అధికారి రవీంద్రనాద్,



తహసిల్దార్ తిరుమలచారి, ఎంపీడీఓ శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, తహసీల్దార్ తిరుమల చారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు, నాయబ్ తహసీల్దార్ కరుణాకర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యకులు పంబి సాంబశివరావు, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, ఎంపీటీసీ షేక్ కత్తులు జమలాపురం, సర్పంచ్ మాల్సూరి స్వప్న, ఎర్రుపాలెం సొసైటీ అధ్యకులు మాల్సూరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ సకుర్తి కిషోర్, గంగా పుల్లారెడ్డి, దేవరకొండ రవి భాస్కర్, వైస్ ఎంపీపీ షోరూం రామకోటయ్య, రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు, పురుషోత్తం రాజు, వివిధ గ్రామాల పట్టాలు పొందిన రైతులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాలొన్నారు.

## ఎస్సీలబ్దిదారులకు భూపట్టాల పంపిణీ



మధిర,జూన్10(ప్రభాతవార్త)

సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మాటూరుపేట,మాటూరు గ్రామాల పరిధిలోని ఎస్సీ కుటుంబాలకు భూమిపట్టాలను శనివారం జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, ఖమ్మం ఆర్డీవో ఎం.రవీంద్రనాథ్‌లు పంపిణీ చేసారు. పట్టణంలోని రైతువేదికలో రాష్ట్ర దశాబ్దివేడుకల్లో బాగంగా నిర్వహించిన సుపరిపాలన దినోత్సవంలో బాగంగా నిర్వహించిన కార్యక్రమంలో లింగాలకమల్‌రాజ్ మాట్లాడుతూ, మాటూరుపేట,మాటూరు గ్రామాలలో ఎస్సీ రైతులు ఏళ్లకాలం నుండి సాగుచేసుకుంటున్న భూములు సొసైటీ కింద కౌనసాగుతుండడం, వీటికి సంబంధించిన హక్కుపత్రాలు లేకపోవడంపై దృష్టిసారించి, సదరు భూముల్లో అనుభవదారులుగా ఉన్న వారిని గుర్తించి హక్కుపత్రాలను అందించడం గర్వంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ అభివృద్దికార్యక్రమాలలో బాగంగా పేద,బడుగు,బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుండడం గర్వించదగిన విషయమన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణసాగరపురాజేష్, ఎంపిడివో ఎస్.కె.సిలార్‌సాహెబ్, కమీషనర్ అంబటిరమాదేవి, కౌన్సిలర్‌లు ఇక్బాల్,వై.వి.అప్పారావు,మాటూరుపేట సర్పంచ్ రావూరిశివనాగకుమారి, పలువురు కౌన్సిలర్‌లు,బిఆర్ఎస్‌నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## బోనకల్‌లో ఓఆర్‌సీ పట్టాలు అందజేత

బోనకల్, ప్రభాతవార్త :

దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బోనకల్ రైతు వేదికలో బ్రాహ్మణపల్లి, గోవిందపురం (ఎల్) గ్రామాలకు చెందిన ఎస్సీ రైతులకు ఓఆర్‌సీ పట్టాలను నేరుగా లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజుపంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ .. ఏళ్ల తరబడి సాగు చేస్తూ పట్టాలు లేకుండా ఇబ్బంది పడుతున్న దీర్ఘకాలిక సమస్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గొప్ప ఆలోచన చేసి రైతులందరికి శాశ్వత పట్టాలను అందజేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇంతటి గొప్ప ఆలోచనతో పేద రైతులకు శాశ్వత పరిష్కారం చేసిన ముఖ్యమంత్రికి అండగా ఉండాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ తహసిల్దార్ తహసిల్దార్ శ్వేత, మార్కెట్ కమిటీ చైర్మన్ మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాస్‌రావు, మండల రైతు కన్వీనర్ వేమూరి ప్రసాద్, ఆర్ఐ లక్ష్మణనాయక్,కంకణాల సౌభాగ్యం, వివిధ హోదాల్లో ఉన్న అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో శుక్రవారం మంచిర్యాల వేదికగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులకు ప్రస్తుతం ఉన్న రూ.3,016 పెన్షన్‌ను రూ.4,116లుగా ప్రకటించిన సందర్భంగా బోనకల్ మండల దివ్యాంగుల అధ్యక్షుడు షేక్ ముస్తాఫా సీఎం కేసిఆర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్తాఫా మాట్లాడుతూ .. దివ్యాంగులకు రూ.1000 పెన్షన్ పెంచడం చాలా సంతోషంగా ఉందని, దీనితో పాటు ఎంతోమంది చదువుకుని ఖాళీగా ఉంటున్న దివ్యాంగుల కోసం బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయాలని, కులమతాలకు అతీతంగా దివ్యాంగుల బంధును ప్రకటించాలని కోరారు.

## పర్యావరణ రక్షణ ప్రథమ కర్తవ్యం

భద్రాచలం ప్రభాతవార్త:

పరిసరాల పరిశుభ్రత కాపాడాల్సిన బాధ్యత అందరిపైన ఉందని, ఎటపాక నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీరాజ్యం పిలుపునిచ్చారు. భద్రాచలం గిరిజన గురుకుల ప్రాంగణంలో జి 20 సమ్మిట్ అవగాహన సదస్సు గిరిజన గురుకులం ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు అధ్యక్షతన జరిగింది. లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ.. మానవాళి మనుగడకే ప్రమా దం ఏర్పడిన నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ నేడు ప్రథమ కర్తవ్యంగా మారిందన్నారు.గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.దేవదాసు మాట్లాడుతూ.. కాలుష్య కోరల నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే రక్షణ చర్యలు చేపట్టాల్సి ఉందేనని, అందుకోసం విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహనను కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థినిలు ప్రదర్శించిన వసుధైక కుటుంబం, గ్లోబల్ వార్మింగ్ తదితర ఏకాంకిక నాటికలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.




# భట్టి పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి సందర్భంగా కేక్ కటింగ్

*ములకలపల్లి, జూన్ 10 (ప్రభాతవార్త) :* సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరాల రవికుమార్ ఆదేశాలమేరకు ములకలపల్లిలో మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి కేక్ కట్చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పేటేటి నర్సింహారావు, కొప్పుల రాంబాబు, యూత్ అధ్యక్షులు ఎండీజహీరుద్దీన్, పెండ్యాల నాగు, మోదుగు సతీష్, ఏసు, గొడ్ల చంటి, బాబు, తానం రమేష్, సున్నం నాగేష్, సున్నం రాజు, కలుకోటి సుందర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

**ఎన్.జగన్నాథపురంలో...:** సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా మండల పరిధిలోని జగన్నాపురంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షులు పామర్తి కృష్ణారావు ఆధ్వర్యంలో జడ్పీటీసీ సున్నం నాగమణి, కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్‌రావులు హాజరై పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తిచేసినందుకు కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అంజుమ్, పుష్పాల హనుమంత్ మండల ఓబీసీ అధ్యక్షులు, గుర్రం జయసుధ మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి రత్నభూషణం మండల నాయకులు, కోండ్రు రవి, మండల కార్యదర్శి, ఎస్.కె.బాబా, గుంటూరు ముత్తయ్య, శోభనాద్రి, గుర్రం కృష్ణమూర్తి, సున్నం సురేష్, మేకపోతుల మారేశ్వరరావు, శ్రీను, లక్ష్మీదేవి, రంగా, వెంకటేశ్వరరావు, పైదా రాములు పాల్గొన్నారు.



## ఉల్వనూరు పీహెచ్‌సీలో 24 గంటల వైద్య సేవలు ప్రారంభం

### - పాల్గొన్న హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు

*పాల్వంచ, జూన్ 10 - (ప్రభాతవార్త):*



పాల్వంచ మండలంలోని ఉల్వనూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సేవలను హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పట్టణ ప్రాంతానికి దూరంగా ఉన్న ఉల్వనూరు, పరిసర గిరిజన గ్రామాలు ఈ 24 గంటల వైద్య సేవలను వినియోగించుకోవాలని అన్నారు. కొత్తగూడెం పరిసర ప్రాంతంలోని నా ప్రజల కష్టాలు తీర్చి పుట్టినగడనడ రుణం తీర్చుకోవాలన్నదే నా లక్ష్యం అని, కాలం మళ్లీ నన్ను నా ప్రాంతంలోని, ప్రతీ కుటుంబానికి మీ పెద్ద కొడుకు స్థానంలో మీకు సేవలందించడానికి నిలబెట్టడం అదృష్టం అన్నారు. తాగునీటి ఎద్దడితో బాధపడుతున్న పాల్వంచ మండలం మందెరికలపాడు గ్రామ పంచాయతీలోని ఒంటిగుడిసె, ఉల్వనూరు బంజర పంచాయతీలోని చిరాతన్‌పాడు గ్రామాలకు జీవీఆర్ ట్రస్టు ద్వారా నీటి ట్యాంకర్లతో వారికి తాగునీటిని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు

### - గ్రూప్I పరీక్ష నిర్వహణపై సమీక్షించిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, జూన్ 10 - (ప్రభాతవార్త):*



గ్రూప్1 పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ వినీత్ అన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎస్పీ కార్యాలయం సమావేశ మందిరంలో పోలీసు అధికారులతో ఆయన సమీక్షించారు. పరీక్షా కేంద్రాల నుంచి చుట్టూ 100 మీటర్ల దూరంలో 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని, హాల్ టిక్కెట్, ఐడీ కార్డు తప్ప మరే ఇతర వస్తువులను అనుమతించరాదని, ఆదివారం ఉదయం 10.15 గంటల తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించకూడదని అన్నారు.



పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉన్న జిరాక్సు సెంటర్లు, కంప్యూటర్ షాపులను ముందస్తుగా మూసివేయించాలని, విధులు నిర్వర్తించే పోలీసు అధికారులు, సిబ్బంది తమకు అందిన సూచనల మేరకు రోల్ క్లారిటీ కలిగి ఉండాలన్నారు.

## ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు హత్యకేసులో సాక్షులకు మనోధైర్యాన్ని నింపిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, జూన్ 10 - (ప్రభాతవార్త):*



గత ఏడాది నవంబర్ నెలలో చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రబోడు గ్రామ శివార్లలో జరిగిన ఫారెస్టు రేంజర్ శ్రీనివాసరావు హత్య కేసు న్యాయస్థానంలో ట్రయల్‌కు వచ్చినందున అట్టి కేసులో సాక్షులుగా ఉన్న 8 మందికి ఈ రోజు ఎస్పి కార్యాయలంలో ఎస్పీ వినీత్ మనోధైర్యాన్ని నింపారు. నిందితులకు న్యాయస్థానంలో శిక్షపడాలంటే సాక్షుల పాత్ర చాలా కీలకమని అన్నారు. నిర్భయంగా ఘటన జరిగిన సమయంలో ఏమైందో గౌరవ కోర్టు వారికి సాక్షులు తెలియపరిస్తే ఎలాంటి కేసులోనైనా నిందితులకు శిక్షపడే విధంగా చేయవచ్చని అన్నారు.

## వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక వాహనం

*కొత్తగూడెం టౌన్, జూన్ 10 - (ప్రభాతవార్త):*





జిల్లా కలెక్టరేట్ ఐడీవోసీ కార్యాలయంలో దివ్యాంగులు, వయోవృద్దుల కోసం ప్రత్యేక ఏర్పాటు చేసిన 8 సీట్ల బ్యాటరీ వాహనాన్ని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు ప్రారంభించారు. ఈ వాహనం ఐడీవోసీకి వచ్చే దివ్యాంగులు, వయోవృద్దులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, కలెక్టర్ అనుదీప్‌లు పాల్గొన్నారు.

## రేపు జరిగే తెలంగాణ2కే రన్‌ను విజయవంతం చేయాలి : ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, జూన్ 10 - (ప్రభాతవార్త):*

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన నిర్వహిస్తున్న తెలంగాణ 2కే రన్‌లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ కోరారు. 12వ తేదీ ఉదయం 6 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డు నుంచి ప్రకాశం స్టేడియం వరకు ఈ 2కే రన్ ఉంటుందని, ప్రజలు, ప్రజా ప్రతినిధులు అందరూ భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## తెలంగాణలో నియంత పాలన, లీకేజ్ పాలన

### - బీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి

### - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

*పాల్వంచ, జూన్ 10 - (ప్రభాతవార్త):*

సమైక్యవాద పాలకుల నుంచి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకెళ్లి కేసీఆర్ లాంటి నియంత చేతిలో పెట్టాల్సి వచ్చిందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఒరగబెట్టిందేమీ లేదని, కేవలం ఫామ్‌హౌస్‌కు పరిమితయ్యాడని అన్నారు. నెలకు రూ.4 లక్షలు జీతాన్ని తీసుకుంటూ కొన్ని సంవత్సరాలుగా సెక్రటేరియట్‌కు రాకుండా అప్పనంగా దొబ్బి తింటున్నాడని, ఇది ఎవడబ్బ సొమ్మని అన్నారు. సంపన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణను లక్షల కోట్ల మేర అప్పుల ఊబిలో నెట్టివేశాడని అన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, వేతన జీవులు, ఆర్టీసీ, సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, విద్యుత్, ప్రభుత్వ ఉద్యోగులు సైతం కేసీఆర్ పాలనలో సరైన సమయానికి జీతాలు రాక తీవ్ర మానసికక్షోభకు గురవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, కొళ్లపూడి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ మహిళా నాయకులు కేతిని కుమారి, సరోజ, మార్తమ్మ, మంజు పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

*కొత్తగూడెం టౌన్, జూన్ 10 - (ప్రభాతవార్త):*



దివ్యాంగులకు ఆసరా పెన్షన్లు వెయ్యి రూపాయలు పెంచిన సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ మహిళా నాయకులు సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాయత్రి, మునీల, నక్క సృజన, మెరుగు అనసూయ, కేడియం కృపావేణి, కర్రీ అపర్ణ, పుట్టి సుజాత, సుప్రజ, బలగం సరిత, సుజాత పాల్గొన్నారు.

# గ్రూప్1 పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- 22 కేంద్రాల్లో 8851 మంది అభ్యర్థులు**

**- అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 10 - ప్రభాతవార్త:*

ఈ నెల 11వ తేదీన ఆదివారం నాడు జరగనున్న గ్రూప్ 1 పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిక్కచ్చిగా పరీక్ష రాయాలని సూచించారు. శనివారం ఐడీవోసీ నుంచి గ్రూప్ వన్ పరీక్ష నిర్వహణకు విధులు నిర్వహించే చీఫ్ సూపరింటెండెంట్‌లు, లైజన్ అధికారులు, రూట్ అధికారులు, స్క్వాడ్ట్నీ అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్ 1 పరీక్షలో



విధులు నిర్వహించే సిబ్బంది 11వ తేదీ ఉదయం 7.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టిక్కెట్‌తో పాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని అన్నారు. బ్లూ లేదా బ్లాక్ పెన్ మాత్రమే వినియోగించాలని, 60 మంది అభ్యర్థులకు ఒక తనిఖీ సిబ్బందిని ఏర్పాటు చేయాలని, అభ్యర్థులు ఓఎంఆర్ షీట్ జాగ్రత్తగా బబ్లింగ్ చేయాలని, బబ్లింగ్‌లో ఏదేని తప్పు జరిగితే తిరిగి ఓఎంఆర్ షీట్ ఇవ్వడం జరగదని అన్నారు. ఉదయం 8 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి రెండు దశల్లో నిశిత పరిశీలన చేసిన తర్వాత మాత్రమే అనుమతించాలని, 10.15 గంటల తర్వాత ఎవరినీ పరీక్షా కేంద్రంలోకి అనుమతించవద్దని, పరీక్షా కేంద్రం గేటుకు తాళం వేయాలన్నారు. అనుమతించిన స్క్రైబ్స్‌ను మాత్రమే అనుమతించాలని, అనుమతి లేని స్క్రైబ్స్‌కు అనుమతి లేదని, పరీక్షా కేంద్రానికి వంద మీటర్ల దూరం వరకు ఎవరిని అనుమతించవద్దని, 144 సెక్షన్‌ను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. పరీక్ష ముగిసే వరకు పరీక్షా కేంద్రాల నుంచి ఎవరిని బయటకు పంపవద్దని అన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.




## అంగన్‌వాడీ కేంద్రాల్లో వెల్‌బేబీ షో

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త:*



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పదవ రోజు పాల్వంచ ప్రాజెక్టు మున్సిపాలిటీ పరిధిలోని వికలాంగుల కాలనీ మెయిన్, మినీ అంగన్‌వాడీ కేంద్రంలో వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు, టీకాలు, తీసుకొని ఆరోగ్యంగా ఉన్న పిల్లలకు వెల్ బేబీషో, గ్రోత్ మానిటరింగ్ డ్రైవ్ నిర్వహించి పిల్లలకు, బాలింతలకు, మహిళలకు ఆటలు, పాటలు పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతలు అందించారు. సీడీపీవో కనకదుర్గ, సూపర్‌వైజర్ అనసూయ, అంగన్‌వాడీ కమిటీ సభ్యులు చీమల స్వరూప, నాగిని, వాసం, ప్రమీల, గుగులోత్ విజయ, అంగన్‌వాడీ టీచర్లు రోజా, శ్రావణి, ఆయా చిలకమ్మ, మహిళలు, బాలింతలు పాల్గొన్నారు.

## ఖమ్మం అమీత్‌షా బహిరంగసభను విజయవంతం చేయండి

*కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:*



ఈ నెల 15వ తేదీన ఖమ్మంలో జరిగే కేంద్ర హోంశాఖా మంత్రి అమీత్‌షా బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జాతీయ మీడియా సెల్ కో ఆర్డినేటర్, ఓబీసీ కేవీ రంగాకిరణ్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమంలో భాగంగా తొమ్మిది సంవత్సరాల నరేంద్రమోడీ పరిపాలనలో సాధించిన ప్రగతి, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విదంగా ఈ కార్యక్రమం రూపొందించడం జరిగిందని, అందులో భాగంగా ఈ నెల 15న గురువారం సాయంత్రం 4 గంటలకు ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ స్టేడియంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడం కోసం ఖమ్మం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## జీకేవోసీ కార్మికులను స్థానికంగానే సర్దుబాటు చేయాలి

*కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:*

సింగరేణి కొత్తగూడెం ఏరియా జీకేవోసీలో పనిచేస్తున్న కార్మికులను మణుగూరు ఏరియాకు బదిలీ చేయవద్దని, స్థానికంగానే సర్దుబాటు చేయాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ కోరారు. శనివారం పిట్ సెక్రటరీ చెరిపల్లి నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో జీకేవోసీ పీవో శ్రీరమేష్, మేనేజర్ మురళీలను కలిసి విన్నవించారు. దీనికి అధికారులు సానకూలంగా స్పందిసూనత కార్మిక సమస్యలపై అడిగి విషయాలను, పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్, శ్రావణ్‌కుమార్, గోపుకుమార్, విప్లవ్‌రెడ్డి, సదానందం, గణేష్, పోషం శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.



## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

*చంద్రుగొండ, జూన్ 10 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు రూ.3116 పెన్షన్ నుంచి మరో వెయ్యి రూపాయలు పెంచుతూ శుక్రవారం సీఎం ప్రకటించడంతో శనివారం చంద్రుగొండలో ఉన్న దివ్యాంగులు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం చంద్రుగొండ ప్రధాన సెంటర్‌లో టీఆర్ఎస్ దిమ్మ వద్ద సీఎం, ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. సీఎం అడక్కుండానే వరాలిచ్చే దేవుడంటూ మా అంగవైకల్యాన్ని మర్చిపోయేలా మమ్మల్ని తమ ఇండ్లలో చులకనగా చూడకుండా కుటుంబ సభ్యులతో పాటు సమానంగా చూసే విధంగా తమ వంతుగా కుటుంబ పోషణకు నెలకు మూడు వేలకు బదులు శుక్రవారం మంచిర్యాల సభలో మరో వెయ్యి రూపాయలు పెంచుతూ ప్రకటిస్తూ వచ్చే నెల నుంచి రూ.4116 ఇస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల గోవిందయ్య, కిరణ్, శ్రీనివాసరావు, ఎస్కే మీరా, రవికుమార్, కరుణాకర్, పున్నం లక్ష్మయ్య, గోవర్ధనా చారీ, ఎండీ హుస్సేన్‌లు పాల్గొన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కొత్వాల

*పాల్వంచ, జూన్ 10 - ప్రభాతవార్త:*

పాల్వంచలో శనివారం జరిగిన పలు శుభ, వర్ధంతి కార్యక్రమాల్లో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాత పాల్వంచ గడియకట్టలో ప్రముఖ రచయిత శిరంశెట్టి కాంతారావు మనుమరాలు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరావు కుమార్తె ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. పాల్వంచ మండలంలోని పుల్లాయిగూడెం గ్రామానికి చెందని మాజీ సర్పంచ్ శెట్టిపల్లి తిరుపతయ్య కుమార్తె వివాహం సందర్భంగా వదూవరులను ఆశీర్వదించారు. నవభారత్‌కు చెందిన మాదవరపు శ్రీనివాస్ ప్రతమ వర్ధంతిలో పాల్గొని నివాళులర్పించారు.



## రామక్కబంజర్‌లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

*చంద్రుగొండ, జూన్ 10 - ప్రభాతవార్త:*



మండలంలోని దామరచర్ల పంచాయతీ రామక్కబంజర్ గ్రామంలో భక్తాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని శనివారం నిర్వహించారు. గ్రామస్తులు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, సర్పంచి ఇర్పా లక్ష్మీపతిలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

*చుంచుపల్లి, జూన్ 10 - ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ దివ్యాంగులకు రూ.3,116 నుంచి వెయ్యి రూపాయలు అధనంగా పెంచి రూ.4,116 ఇస్తామని హామీ ఇవ్వడం పట్ల నాయకులు, దివ్యాంగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, దివ్యాంగులు, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, ఉప సర్పంచ్ రమేష్, రాజేష్, లక్ష్మణ్, రమేష్, కనుకుంట్ల రవి, తొగరు రాజశేఖర్, రామన్, కుమారస్వామిలు పాల్గొన్నారు.



# నా తుదిశ్వాస వరకు సేవా కార్యక్రమాలు

**- అందరం కలిస్తే రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు**
**- కొత్తగూడెంలో రాజకీయాలు మండుతున్నాయి...**
**- మీరందరూ నాతో కలిసి ముందడుగు వేయండి**
**- మీ ప్రేమ, ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడు ఉండాలి**
**- జీఎస్ఆర్ మొబైల్ క్లినిక్, ఫ్రీ అంబులెన్స్ సర్వీస్ ప్రారంభం**
**- ప్రారంభించిన హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు**





**కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:** నేను ప్రజలకు సేవ చేయడానికే వచ్చాను... నా తుదిశ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూనే ఉంటానని, నేను ఏ స్థాయిలో ఉన్నా ఈ ప్రాంత ప్రజలకు సేవా కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని రాష్ట్ర హెల్త్ డైరెక్టర్, జీఎస్ఆర్ ట్రస్టు అధినేత డాక్టర్ గడల శ్రీనివాసరావు అన్నారు. కొత్తగూడెం పట్టణంలో జీఎస్ఆర్ ట్రస్టు వేదికగా మొబైల్ క్లినిక్‌ను, ఉచిత అంబులెన్స్ సర్వీసులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో డాక్టర్ గడల శ్రీనివాసరావు మాట్లాడుతూ... నిజంగా అందరం కలిస్తే రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాలు మరింతగా కొనసాగుతాయని, మన కొత్తగూడెం జిల్లా వచ్చేసి బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసీ, బంజారాల జిల్లా. సుమారు 90 శాతం మందికి పైగా ఉన్నారన్నారు. ఈ జిల్లా బీసీల ఖిల్లా... మన ఎస్సీల ఖిల్లా... ఎస్టీల ఖిల్లా... ఈ జిల్లాను మనం కాపాడుకోవాలి. దీన్ని కాపాడుకుంటేనే మన అస్తిత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మీ అందరి సహాయ సహకారాలతో మనం పనిచేసుకోవాల్సిన అవసరం ఉంది. కొత్తగూడెం బొగ్గుగనుల ప్రాంతంలో ఎండలు ఎలా మండిపోతున్నాయో అలానే కొత్తగూడెంలో రాజకీయాలు కూడా అలానే మండుతున్నాయి. ఈ మంటలను మనం చల్లబర్చుకోవాలంటే ఈ కొత్తగూడెం నియోజకవర్గాన్ని బడుగు, బలహీన వర్గాల ఖిల్లాగా మార్చుకోవాల్సిన అవసరం ఉంది. అందరం కలిసి ముందుకు పోవాలి. మీరందరూ నాతో కలిసి ముందుకు అడుగు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాబోయే రోజుల్లో కూడా మీపైన పూర్తి నమ్మకం ఉంది. మనమందరం కలిసి మరో కొత్త కొత్తగూడెం నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. మీ ఆశీస్సులు, అభిమానాలు, మీ ప్రేమ నాపై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. వెనుకబడిన గ్రామాలకు, మారుమూల తండాలకు మెరుగైన వైద్యం అందించడమే తన లక్ష్యం అని, ప్రజల ఆరోగ్య, అవసరాల దృష్ట్యా జీఎసనఆర్ ట్రస్టు ద్వారా ఉచితంగా అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో మంత్రి హరీష్‌రావు కృషితో ఆరోగ్య తెలంగాణ తీర్చిదిద్దుకుంటున్నామని, కొత్తగూడెం పరిసర ప్రాంతంలో తిరిగి ఈ మొబైల్ క్లినిక్‌లో 18 రకాల రక్త పరీక్షలతో పాటు నిత్యం డాక్టర్లు అందుబాటులో ఉంటారన్నారు. జీఎస్ఆర్ ట్రస్టు ద్వారా మారుమూల ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో అంబులెన్స్, మొబైల్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యగం, ఉపాధి ఉజ్వల భవిష్యత్తు అనే నినాదంతో మొదలైన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, ట్రస్టు ఆధ్వర్యంలో వంద మందికి పైగా నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచి హైదరాబాద్‌లోని కార్పోరేట్ ఆస్పత్రుల్లో శస్త్ర చికితనసలు చేయించామని అన్నారు. నా ప్రాంత ప్రజలకు గిరిజన తండాలకు మెరుగైన వైద్యం అందించడం కోసం ఏర్పాటు చేసిన ఈ మొబైల్ క్లినిక్‌లో 18 రకాల రక్త పరీక్షలు చేసే ల్యాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే, మెమోగ్రఫీ, తదితర పరీక్షలతో పాటు శస్రనత చికిత్సలు చేయడానికి డాక్టర్లు, నర్సులు నిత్యం అందుబాటులో ఉంటారని అన్నారు. టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా అంబులెన్స్ సర్వీసులు పూర్తి ఉచితంగా పొందవచ్చని, మరికొద్ది రోజుల్లో మరో యూనిట్‌ని కూడా అక్షయా ఫౌండేషన్ సహకారంతో డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో వెనుకబడిన ప్రాంతాల్లో సేవలందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



## పాలన వికేంద్రీకరణతో ప్రజల చెంతకు పాలన

**- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు**

**కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:** పరిపాలన వికేంద్రీకరణ వల్ల పాలనా వ్యవస్థను ప్రజల చెంతకు చేర్చినట్లు ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో సుపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు రాష్ట్రంలో సుస్థిరమైన వ్యవస్థ ఉందని, అలాగే పోలీసింగ్‌తో శాంతిభద్రతలు పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. శాంతిభద్రతలు బావుంటేనే పెట్టుబడులు వస్తాయని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తదుపరి అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులతో ప్రథమ స్థానంలో నిలిచామని అన్నారు. ఆనాడు తన గ్రామం నుంచి ఖమ్మం వెళ్లాలంటే ఒక రోజు పట్టేదని, నేడు ఆ స్థితి నుంచి పరిపాలనను ప్రజల చెంతకు చేర్చినట్లు చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తదుపరి 10 జిల్లాలను 33 జిల్లాలుగా వికేంద్రీకరణ చేశామని, ఉమ్మడి రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లు ఒకే దగ్గర జరిగేవని, నేడు తహసీల్దార్ కార్యాలయాల్లో జరుగుతున్నాయని, ఇవన్నీ పరిపాలన వికేంద్రీకరణ వల్లనే జరుగు తున్నాయన్నారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... కష్టపడి సాధించుకున్న రాష్ట్రంలో అనేక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రజలకు ఎలాంటి సేవలు కావాలో అలాంటి సేవలు అందించడం మన బాధ్యత అని, ఆ విధంగా ప్రజలు కోరిన సమస్యల పరిష్కరిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో బ్రహ్మాండంగా పనిచేసే కలెక్టర్, అధికారులు ఉన్నారని అభినం దించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ... తెలంగాణ వస్తే చిమ్మచీకటి అవుతుందని నేడు అన్ని రంగాలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా ఇస్తున్నట్లు చెప్పారు. నేడు వ్యవసాయం పండుగా ఉందని, రాష్ట్ర ఏర్పాటుకు ముందు 205 ఉన్న గ్రామ పంచాయతీలను రాష్ట్ర ఏర్పాటు తదుపరి 481 పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. పరిపాలన వికేంద్రీకరణ వల్ల వేయి నుంచి 1500 మంది జనాబా ఉన్న గ్రామాలను పంచాయతీలుగా ఏర్పాటు జరిగిందని, వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలను ప్రభు త్వం కల్పించినట్లు చెప్పారు. అనంతరం జాతీయ స్థాయిలో ఆరోగ్య పంచాయతీ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన గౌతంపూర్ పంచా యతీ సర్పంచ్ సుజాత, కార్యదర్శి షర్మిలను శాలువ కప్పి సత్కరించారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంంలో ఎస్పీ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌కు విశేష స్పందన



**కొత్తగూడెం లీగల్, జూన్ 10 - ప్రభాతవార్త:** జిల్లా కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌కు విశేష స్పంద న లభించింది. ఎస్‌బీఐ బ్యాంకు కొత్త గూడెం వారి సౌజన్యంతో కక్షిదారులకు పులిహోర, మంచినీటి సౌకర్యం కల్పించారు. బార్ జనరల్ సెక్రటరీ రామారావు మజ్జిగ ప్యాకెట్లను అందించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి, బార్ అద్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, జనరల్ సెక్రటరీ రావిలాల రామారావు, ట్రెజరర్ సంతోస్‌లాల్ సాహు, స్పోర్ట్స్ సెక్రటరీ పిట్టల రామారావు, న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. ఈ లోక్‌అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 3154 కేసులు పరిష్కారంం అయ్యాయి. కొత్తగూడెంలో సివిల్ కేసులు 5, మోటార్ వాహన ప్రమాద కేసుల్లో రూ.14లక్షలు, క్రిమినల్ కేసులు 1705 పరిష్కారం కాగా బ్యాంకు పీఎల్‌సీ కేసులు 27 పరిష్కారం అయ్యాయి. ఇల్లెందులో సివిల్ కేసులు 3, క్రిమినిల్ కేసులు 116, పీఎల్‌సీ కేసులు 2, భద్రాచలంలో క్రిమినల్ కేసులు 1164, బానయంకు పీఎల్‌సీ కేసులు 19, మణుగూరులో క్రిమినల్ కేసులు 113 కేసులు పరిష్కారం జరిగాయి.



# నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ





జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నది నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలమూర్తులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవి పర్యవేక్షించారు.







## సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*





ముస్తఫా నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, శ్రీనివాస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ టీచర్లకి, ఆశ్వలకు ముస్తఫానగర్ కమ్యూనిటీ హాల్ నందు శనివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ యువాంజలిన్, శ్రీనివాస్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీ లోహిత, డాక్టర్ సాయి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన 23 డివిజన్ కార్పొరేటర్ మగ్బుల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆకస్మాత్తుగా జరిగే గుండెపోటు మరణాలు నివారించడానికే అందరికీ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం హర్షనీయమని తెలియజేశారు. ఈ శిక్షణను మీరందరూ ఉపయోగించుకొని ప్రజల ప్రాణాలను రక్షించడంలో తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు తాళ్లూరి శ్రీకాంత్, అంగన్వాడీ సూపర్వైజర్లు పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## బుక్ ఫెయిర్ పోస్టర్ ఆవిష్కరణ

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఖమ్మం బుక్ ఫెయిర్ పోస్టర్‌ను ఖమ్మం నగర మేయర్, కమిషనర్ ఆదర్శ్ సురభి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఆదివారం ఖమ్మం గుమ్మంలో పుస్తక మహోత్సవం ప్రారంభం కానుంది. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సౌజన్యంతో తెలంగాణ బుక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ప్రముఖ పబ్లిషర్స్ కు చెందిన 25 స్టాల్స్‌తో జూన్ 11 నుంచి 18 వరకు పుస్తక మహోత్సవం జరుగనుంది. సందర్శన వేళలు మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు. ఈ వారం రోజుల పుస్తక పండుగను పుస్తక ప్రియులు, విద్యార్థులు, యువతీ, యువకులు, కవులు, రచయితలు సందర్శించి, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బుక్ ట్రస్ట్ కార్యదర్శి కోయ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## హోం శాఖ మంత్రిని సన్మానించిన ముస్లిం మైనార్టీ నాయకులు

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సారథ్యంతో అభివృద్ధి పనులు ప్రారంభించటానికి ఖమ్మానికి విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి జనాబ్ మహమ్మద్ అలీని ఎస్ఎస్పీ గెస్ట్ హౌస్ నందు హోం మంత్రిని ముస్లిం మైనార్టీ నాయకులు, ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా, నూర్బాష్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు షేక్ సిద్దాసాహెబ్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ యాకూబబ్ బాబా తదితరులు సన్మానించారు.

# బాలుడికి పునర్జన్మ ప్రసాదించిన కిమ్స్ వైద్యులు

*ఖమ్మం విద్య విభాగం, జూన్ 10, ప్రభాతవార్త:* ఓ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలైన 11 సంవత్సరాల బాలుడికి కిమ్స్ వైద్య బృందం పునర్జన్మను ప్రసాదించారు. ఈనెల 1వ తేదీన కొణిజర్ల మండల కేంద్రం సమీపంలోని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా, 11 సంవత్సరాల ఈ బాలుడు పి. దివిజిత్ అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. అతన్ని ఖమ్మం కిమ్స్ హాస్పిటల్‌కు తీసుకురావడం జరిగింది. బాలుడికి వైద్య సేవలు అందించిన



వైద్యులు డాక్టర్ కాటగడ్డ యమున, ఆర్థోపెడిక్ డాక్టర్ మేదర మెట్ల అనీల్ కుమార్‌లు పరిశీలించారు. ఊపిరితిత్తులు,భుజం,ఎముకలు దెబ్బతిన్నట్లు గుర్తించి వెంటిలేటర్ అమర్చి విరిగిన వాటికి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసి బాలుడు సంపూర్ణంగా కోలుకున్న తరువాత శనివారం డిస్‌చార్జ్ చేశారు. ఈ సందర్భంగా వైద్యులకు, హాస్పిటల్ మేనేజ్ మెంట్ బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాణాపాయం నుండి బాలుడిని కాపాడిన వైద్యులకు కిమ్స్ మేనేజ్మెంట్ వైద్యులకు అభినందనలు తెలియజేశారు.

# విజయవంతంగా వేయి కిలోమీటర్లు పీపుల్స్ మార్చ్

**-మండే ఎండల్లోనూ విశ్రమించని విక్రమార్క**

**-నాడు వైఎస్ఆర్ నేడు భట్టి**

**-ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**-జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో సంబరాలు**

*ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :* సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర విజయవంతంగా 1000 కిలోమీటర్లు కొనసాగి ముగిసింది. మండుటెండలను సైతం లెక్కచేయకుండా విక్రమార్క తన నడకను కొనసాగించారు. ప్రజల కష్టా, నష్టాలు తెలుసుకుంటూ విశ్రమించకుండా కొనసాగించిన



పాదయాత్ర ముగిసినందున జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ముగింపు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మీడియాతో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, వాళ్ళ దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, రాష్ట్ర నాయకులు రాయల నాగేశ్వరరావు తదితరులు మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి మండలం నుండి మొదలుపెట్టిన పాదయాత్ర విజయవంతంగా ముగిసింది అన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్ర స్ఫూర్తితో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర మొదలుపెట్టారని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యక్తిగా సీఎల్పీ హోదాలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేయడం జిల్లాకే గర్వకారణమని అన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున భట్టి విక్రమార్కకు ప్రత్యేక అభినందనలను తెలిపారు. ఈనెల 25న ఖమ్మంలోని భారీ బహిరంగ సభతో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగుస్తుందని, ప్రతి కార్యకర్త సభను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం అధ్యక్షుడు రాందాస్ నాయక్, నారాయణరావు, పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఎస్టీ సెల్ నాయకులు బానోత్ రాజునాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, తదితర నాయకులు పాల్గొన్నారు.




# వికలాంగులకు మరో వెయ్యి పింఛన్ గొప్ప నిర్ణయం

**-ప్రభుత్వ విప్, పినపాక**

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:*
వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం మరో వెయ్యి పింఛన్ పెంపు గొప్ప నిర్ణయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా వికలాంగులకు మరో వెయ్యి పింఛన్ పెంపు నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో దివ్యాంగులకు మరింత ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ప్రతి నెల ఇస్తున్న రూ.3016 ఫించన్‌కు మరో వెయ్యి రూపాయలు పెంచి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.



## పీపుల్స్‌మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి

*కరకగూడెం,భాతవార్త:*
సీఎల్పీ నేత మల్లుభట్టి విక్రమార్క చేస్తున్నటువంటి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కరకగూడెం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ కేక్ కట్‌చేసి భట్టి విక్రమార్కను ప్రశంసించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భట్టి పాదయాత్రలో ఉప్పొంగిన ప్రజాభిమానం

**-1000కిమీ పూర్తి చేసుకున్న సందర్భంగా**

**శుభాకాంక్షలు తెలిపిన పార్టీ శ్రేణులు.**

*మణుగూరు రూరల్,జూన్ 10 ప్రభాతవార్త:*



సీఎల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిమీ పూర్తి చేసుకున్న సందర్భంగా మణుగూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల నాయకుడు పిరినాకీ నవీన్ అధ్యక్షతన పార్టీ శ్రేణులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి భట్టికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తేవడం కోసం ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనను ఎండగడుతూ..గ్రామాల్లో లక్షలమందిని కలుస్తూ నేరుగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారన్నారు. భట్టి పాదయాత్రలో కాంగ్రెస్ అభిమానులు, పార్టీ శ్రేణులు జనసంద్రంలా ఆయన వెంట నడిచారన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. పేదల కోసం,కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. బీరం సుధాకర్,కొత్తపల్లి సత్యనారాయణ, మాధవరావు, షేక్ లతీఫ్,శివ,మధు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమాలలో అన్నదానం

*అశ్వాపురం,జూన్10,ప్రభాతవార్త.*
ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైన్యం మండల కన్వీనర్ ముత్తినేని వాసు పుట్టినరోజును పురస్కరించుకొని ఎంపీపీ ముత్తినుని సుజాత ఆధ్వర్యంలో శనివారం మణుగూరు,సీతారామపురం, మంచికంటినగర్‌లోని వృద్ధాశ్ర మాలలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు.అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షరీఫుద్దీన్,ఎస్‌కే ఖదీర్,వలబోజు మురళీకృష్ణ, అక్కినపల్లి రమేష్,నాగుబండి అనిల్, గొల్లపల్లి నరేష్‌కుమార్,బైగాని శివ,ఐలపాక వరప్రసాద్,కంటెం నవీన్, రమేష్, రామయ్య,కోలా నాగేశ్వరరావు, బొజ్జ కృష్ణ పాల్గొన్నారు.



## మణుగూరులో లోక్ అదాలత్

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:*
మణుగూరు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు నందు శనివారం మెగా లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు కోర్టు మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు పాల్గొని కక్షిదారులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. క్షణికావేశంలో నేరం చేసిన వారు లోక్ అదాలత్‌లో రాజీ పడవచ్చు అన్నారు. ఈ లోక్ అదాలత్‌లో మణుగూరు పోలీస్ స్టేషన్ పరిధిలో 73 కేసులు, ఏడూళ్ల బయ్యారంలో 15, అశ్వాపురంలో 49 చొప్పున మొత్తం 137 కేసులు రాజీపడినట్లు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల శ్రీనివాసరావు, మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు, సీఐలు ముత్యం రమేష్, బి.రాజగోపాల్, ఏపీపీ దుర్గాబాయ్, న్యాయవాదులు దాసరి కవిత, చిర్రా రవి, చిర్రా సరస్వతీ, పోశం భాస్కర్, చొక్కయ్య, సావిత్రీ, శైలజా, పద్మావతి, విజయలక్ష్మీ, సంధ్య, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని డ్యూటీలు

**మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ**

**బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో కాంట్రాక్ట్ కార్మికులు అరిచేతిలో ప్రాణాలు పెట్టుకుని డ్యూటీలు చేస్తున్నారని, ప్రైవేట్ కంపెనీలో కాలపరిమితి పూర్తయిన వెహికిల్స్ నడుపుతున్నారని మణుగూరు ఏరియా ఐఎన్‌టీయూసీ బ్రాంచి ఉపాధ్యక్షులు వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో ప్రైవేట్ కంపెనీలో పని చేసే కార్మికులు సర్వీస్ అయిపోయి మూనల పడేసే వాహనాలను సైతం నడుపుతున్నారని ఈ వాహనాలు నడిపే కార్మికులు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. సింగరేణి అధికారులు, ప్రైవేట్ కంపెనీ యాజమానులకు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. రక్షణ నిబంధనలు నిర్లక్ష్యం చేస్తూ ఫిర్యాదులను పెడచెవిన పెడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా సింగరేణి అధికారులు ప్రైవేటు కంపెనీల నిర్వాహకులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్థికసాయం అందజేసిన ఎంపీపీ

*అశ్వాపురం,జూన్10,ప్రభాతవార్త.*



అశ్వాపురం పంచాయతీలోని కొమ్ముగూడెంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని చావ పాపారావు,కుర్సం రాంబాబుకు చెందిన రెండు పూరిండ్లు కాలి బూడిదయ్యాయి.అగ్నిప్రమాదంలో ఇంట్లోవున్న దుస్తులు, బియ్యం, వ్యవసాయ పనిముట్లు కాలిపోయాయి.విషయం తెలుసుకున్న ఎంపీపీ ముత్తినేని సుజాత సోమవారం కాలిన ఇండ్లను పరిశీలించి, బాధితులను పరామర్శించి వారికి 5వేల రూపాయలు నగదు అందజేశారు. బాధితులను పరామర్శించిన వారిలో జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్,ఎస్‌కే ఖదీర్,వలబోజు మురళీకృష్ణ, అక్కినపల్లి రమేష్, నాగుబండి అనిల్,గొల్లపల్లి నరేష్‌కుమార్,బైగాని శివ, ఐలపాక వరప్రసాద్,కంటెం నవీన్, రమేష్, రామయ్య, కోలా నాగేశ్వరరావు,బొజ్జ కృష్ణ వున్నారు.

## పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పట్ల అభినందనలు



*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:*
సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శనివారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాభివందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. ఈ పాదయాత్ర వెయ్యి కిలోమీటర్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా శుభాభివందనలు తెలపడం జరిగిందన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం సుధాకర్‌రెడ్డి, కొత్తపల్లి సత్యనారాయణ, మాధవరావు, లతీఫ్, శివ, నాగేశ్వర్‌రావు, మల్లేష్, నవీన్, లాలు, పవన్, నాగరాజు, నరేష్, మహేష్, మధు, వెంకన్న, సాజిద్దీన్, కళ్యాణ్, చింటు, రైసిద్దీన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మల్లన్న ఆశయాల కోసం పోరాడుదాం

**-సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ**

**రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మధు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 10:*
తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ప్రతిఘటనోద్యమ నాయకులు కామ్రేడ్ పప్పుల మల్లన్న ఆశయ సాధనకై పోరాడాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు అన్నారు. ఆయన శనివారం మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో జరిగిన పప్పుల మల్లయ్య(మల్లన్న) సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. భారత ప్రజల విముక్తికి దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథా సరైన మార్గం అని సంద్రాపుల్లారెడ్డి రూపొందించిన ప్రతిఘటన పోరాట రాజకీయాల కోసం దృఢంగా నిలబడ్డారని, ఎన్ని నిర్బంధాలు వచ్చినా తట్టుకుని పని చేయడం స్ఫూర్తిదాయకం అన్నారు. మల్లన్న ఆశయ సాధనకై పోరాటమే నిజమైన నివాళి అని అన్నారు. తొలుత రెండు నిమిషాలు మౌనం పాటించి మల్లన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు మిడిదొడ్డి నాగేశ్వరరావు, ఎస్‌కే సైదులు, మోరె రవి, కుంజా రాజన్న, కుంజా అరుణ, రాపర్తి లక్ష్మీ, కందగట్ల సురేందర్, యాకన్న, కుంజా కృష్ణ, సారంగపాణి, పర్శక రవి, నరేష్, ఎల్ రవి, మల్లన్న పాల్గొన్నారు.



## భట్టి పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి పట్ల హర్షం



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:
భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భద్రాచల శాసనసభ్యులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య ఆదేశానుసారం, మహిళా డీసీసీ అధ్యక్షులు తోట దేవి ప్రసన్న ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి, బూర్గంపహాడ్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చల్లా వెంకటనారాయణ, బూర్గంపహాడ్ మహిళా కార్యదర్శి భూక్య సుగుణ, బూర్గంపహాడ్ టౌన్ అధ్యక్షులు మంద నాగరాజ్, కువ్వారపు వెంకటేష్, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నకొడుకే కడతేర్చాడు ...! -జల్సాలకు అడ్డువస్తున్నాడని కన్నతండ్రిని చంపిన కసాయి కొడుకు

సారపాక, ప్రభాతవార్త :
జల్సాలకు అలవాటు పడిన కొడుకును తండ్రి మందలించడంతో కన్న తండ్రిని హత్య చేసిన ఘటన పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో శనివారం చోట చేసుకుంది. వివరాలు సారపాకలోని ఐటీసీ కర్మాగారంలో క్యాజువల్ కార్మికుడిగా పనిచేస్తున్న





జాఫర్ రఫీ(38) మసీద్ రోడ్డులో నివాసం ఉంటున్నాడు. ఇతనికి భార్య, కొడుకు, కుమార్తె ఉన్నారు. ఇటీవల కాలంలో తన కుమారుడైన మైనర్ బాలుడు జల్సాలకు అలవాటుపడటంతో శుక్రవారం రాత్రి కుమారుడితో పాటు భార్యను మందలించారు. దీంతో ఆగ్రహానికి గురైన కుమారుడు శనివారం తెల్లవారు జామున నాలుగు గంటల సమయంలో నిద్రిస్తున్న తన తండ్రి జాఫర్ రఫీ తలపై సుతితో మోది హత్య చేశాడు. హత్య సమాచారం అందుకున్న పోలీసులు జాగిలాలతో ఘటనా స్థలానికి చేరుకొని జాగిలం ఇచ్చిన క్లూస్‌తో కుమారుడైన మైనర్ బాలుడే హత్య చేసినట్లుగా నిర్ధారణకు వచ్చినట్లు సమాచారం. కాగా ఈ హత్యలో మృతుడు భార్య పాత్రపై కూడా అనుమానాలు వ్యకం చేస్తూ మృతుడు, సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలాన్ని పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సిఐ నాగరాజు, ఎస్ఐ సంతోష్‌లు పరిశీలించారు.

## వెంకిర్యాలలో ఆర్టీసి బస్టాండ్ ప్రారంభం

బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త
బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో నూతనంగా నిరి ్మంచిన బసా ్టండ్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి శనివారం ప్రారంబించారు. ఈ సదంర భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుదాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, సర్పంచు అరిగె సుదర్శన్, ఎంపిటిసి గండు వసంత బస వ్వయ్య, ఉప సర్పంచు కొండూరు వెంకటేశం, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్, సతీష్, మల్లేశం, వెంటకేశం, స్వరూప మైసయ్య, రఘుపతి, రాకేష్, బాలరాజు, గణేష్, పెద్దరాములు, చెరుకు కుమార్, మల్లేశం తదితరులున్నారు.

## గ్రామస్థులకు చట్టాలపై అవగాహన

మహబూబాబాద్ రూరల్, జూన్10, ప్రభాతవార్త
సమాజంలో జరుగుతున్న అక్రమాలపై గ్రామస్థులకు షీటీమ్ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం మండలం లోని అయెధ్యగ్రామంలో జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు సీసీఎస్ సిఐ గంద్రాతి మోహన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, బాల్యవివాహాల నిర్మూలణ కోసం కృషిచేయాలన్నారు. గ్రామాలల్లో ఇలాంటి సంఘటనలు జరిగితే వెంటనే డయల్100, షీటిమ్ వాట్సప్ నెంబర్ 8712656935, 7901142009నెంబర్‌లకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోల సత్యం, అరుణ, రమేష్, ఉర్మిల, సుప్రజ, ఉప్పలయ్య(గాంధీ) తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రతిష్ఠా



తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త
మండల పరిధిలోని బాలపేట గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేకా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని సండ్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు డి. వెంకటలాల్, బాలపేట సర్పంచ్ కోసరి వెంకట నరసింహారావు, నామా సేవా సమితి జిల్లా యూత్ నాయకులు రేగళ్ళ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో సుపరిపాలన దినోత్సవం



తల్లాడ, జూన్ 10, ప్రభాతవార్త
దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక రైతు వేదికలో సుపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ శ్రీలత అధ్యక్షతన రెవెన్యూపరంగా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం ప్రయోగా త్మకంగా ధరణి కార్యక్రమాన్ని రూపొందించి రైతులకు జవాబుదారీగా పనిచేస్తుందన్నారు. వివిధ గ్రామాల నుండి రైతులు, నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, సర్పంచ్ ఒగ్గుల సీతారామిరెడ్డి, డిప్యూటి తహశీల్దార్ ఏ. వనజ, వజ్రాల రామిరెడ్డి, బద్దం కోటిరెడ్డి, గిర్దావర్లు రాధిక, శ్రీనివాసచారి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## . ఘనంగా సుపరిపాలన దినోత్సవ వేడుకలు

మహబూబాబాద్ రూరల్, జూన్10, ప్రభాతవార్త
రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మల్యాల గ్రామశివారు సాదుతండా గ్రామపంచాయతీలో సుపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ భూక్య వినోద రమేష్ మాట్లాడుతూ.. సుపరిపాలన వికేంద్రికరణ వలన కొత్త గ్రామపంచాయతీలు ఏర్పడడం వలన పరిపాలన ప్రజలకు చేరువై సత్వరమే పౌర సేవలు అందుతాయన్నారు. గతంలో అభివృద్ధికి నోచుకొని తండాలు, మా తండాలో మా రాజ్యం కల సాకారమైన కొత్త గ్రామపంచాయతీగా తండా ఏర్పడి అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుగులోతు శాంతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు హరిలాల్, శంకర్, పుల్లయ్య, గణేష్, పార్వతి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## కేజిబివి సిబ్బందిపై వేదింపులు ఆపాలి

మహబూబాబాద్, జూన్10, ప్రభాతవార్త
జిల్లాలోని కేసముద్రం మండలంలోని మహమూద్ పట్నం శివారు కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న నల్లతీగెల నాగలక్ష్మి, కదిరె నాగమ్మ, పోసారపు ఎల్లమ్మ, ఇస్సంపెల్లి సమ్మక్క, సంకపల్లి నాగమ్మ, వాంకుడోతు సరోజలు పాఠశాలకు చెందిన వార్డెన్, ఏఎన్ఎం, అకౌంట్ ఆఫిసర్ ముగ్గురు కలసి తమను వేదిస్తున్నారని వెంటనే వేదింపులు ఆపాలని జిల్లా కలెక్టర్‌కు శనివారం సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సుమారు 500మంది ఉన్న ఆశ్రమ పాఠశాలలో చేసిన పనులన్ని పక్కన పెట్టి తమపై ఇష్టానురీతిగా అజమాయిషి చేస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని వాపోయారు. ఇటీవల హాస్టల్‌ను సందర్శించిన విద్యార్థి సంఘాల నాయకులు ఈ ముగ్గురిపై విచారణ జరిపించాలని పత్రికలో పచురితమైనప్పటి నుండి తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నా రన్నారు. సిబ్బందికొరత ఉన్నప్పటికీ తామే అన్ని పనులు చేస్తున్నా తమపై నిందలు వేస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి విషయంపై విచారణ జరిపిం చాలని, సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.




## లోక్ అదాలత్‌లో రాజీపడ్డ కేసులకే చట్టబద్ధత



ఇల్లెందు, ప్రభాతవార్త :
లోక్ అదాలత్‌లో రాజీపడ్డ కేసులకే చట్టబద్ధత ఉంటుందని ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లెందు ప్రిన్సిపల్ కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల న్యాయ సేవా అధికార సంస్థ ఛైర్మన్, ఇల్లెందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రికరెడ్డి హాజరై నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పంచాయతీ పెద్ద మనుషుల మద్య నిర్వహించి పరిష్కరించబడే కేసుల్లో చట్టబద్ధత ఉండదని, అదే కోర్టుకు వచ్చి లోక్ అదాలత్‌లో రాజీపడ్డ కేసులకు చట్టబద్ధత ఉంటుందని కోర్టుకు వచ్చి రాజీపడితే ఇరువురు పార్టీలు గెలిచినట్టే అని ఈ కేసుల్లో పై కోర్టులకు అప్పీల్ పోయే అవకాశం కూడా ఉండదని తెలిపారు. దీనితో విలువైన కాలాన్ని, డబ్బులను వృధా చేసుకోకుండా ఈ యొక్క నేషనల్ లోక్ అదాలత్ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి సత్యప్రకాష్‌తో పాటు ఎగ్జిక్యూటీవ్ బాడీ మెంబర్లు వైస్ ప్రెసిడెంట్ భూక్య రవికుమార్‌నాయక్, జనరల్ సెక్రటరీ సువర్ణపాక సత్యనారాయణదొర, జాయింట్ సెక్రటరీ కీర్తి కార్తీక్, ట్రెజరర్ కె.ఉమామహేశ్వరరావు, లోక్ అదాలత్ మెంబర్ దంతాల ఆనంద్, ఏపీపీ కుంట శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎన్.చెన్నకేశవరావు, తుమ్మలపల్లి ప్రభాకర్, పి.బాలకృష్ణ, జూనియర్ న్యాయవాదులు వరాల నరసింహారావు, సీహెచ్ నవీన్‌కుమార్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 12న ఇల్లెందులో 2కె రన్

ఇల్లెందు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఇల్లెందు పోలీస్ సబ్ డివిజన్ పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఈనెల 12న ఉదయం ఆరు గంటలకు ఇల్లెందులో 2కె రన్ నిర్వహిస్తున్నట్లు ఇల్లెందు సీఐ కరుణాకర్ తెలిపారు. ఇల్లెందు పట్టణంలోని గోవింద్ సెంటర్ నుంచి జగదాంబసెంటర్ వరకు నిర్వహించే 2కె రన్‌కు ఇల్లెందు పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంత ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్10, ప్రభాతవార్త
ఐక్య ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కరించుకోవచ్చని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజు, కుంటు ఉపేందర్‌లు అన్నారు. శనివారం ఈనెల 16న ఆదిలాబాద్ నుండి ప్రారంభమయ్యే జీపుజాత గొడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఐసిడిఎస్ రక్షణ, కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, అదనపు పనికి అదనపు వేతనం ఇతర సమస్యలు పరిష్కరించుకునేందుకు జీపుజాతను ప్రారంభిస్తు న్నామని, ఈ నెల 27న మానుకోటకు చేరిన సందర్భంగా జరిగే బహిరంగ సభలో యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పద్మ, జయలక్ష్మిలు పాల్గొననున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని వారిపట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిం చాలని లేనిచో పోరాటాలకుఅంగన్వాడీలు సిద్ధంకావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోతు సరోజ, మంగ, స్నేహబిందు, నాయకులు దారా సుజాత, సలీమ, బాగ్య, హలీమ, అనురాధ, రజిని, ఉపేంద్ర, సిఐటియు కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న పాల్గొన్నారు.

# మందలపల్లిలో ముగిసిన క్రికెట్ పోటీలు





విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే

దమ్మపేట, జూన్ 10 ప్రభాతవార్త:

మండల పరిధిలోని మందలపల్లి గ్రామంలో శ్రీధర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు శనివారంతో ముగిసాయి. ముగింపు వేడుకల్లో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతో దోహద పడతాయని యువత తప్పని సరిగా కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని అన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన నాగుపల్లి జట్టుకు పామాయిల్ రైతు సంఘ రాష్ట్ర నాయకులు ఆలపాటి రామచంద్రప్రసాద్ సహకారంతో రూ.30వేలు, ద్వితీయ బహుమతి మందలపల్లి టీమ్‌కు జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు సహకారంతో రూ.20వేలు, మూడొవ బహుమతి అంకంపాలెం జట్టుకు సర్పంచ్ మడివి దుర్గ సహకారంతో రూ.10వేలను అందజేశారు. అదే విధంగా ఉత్తమ వ్యక్తిగత ప్రదర్శనలు చేసిన వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు పలువురిని కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఆకుల కృష్ణారావు, దారా యుగంధర్, యార్లగడ్డ శ్రీనివాసరావు, నల్లగుళ్ల సత్యనారాయణ, అబ్దుల్‌జిన్నా, ఎస్‌కె బుడే, నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.




## . సాధారణ సర్వసభ్య సమావేశం

దమ్మపేటరూరల్,జూన్ 10 ప్రభాతవార్త :

ఈ నెల 12 వతేదీ సోమవారం మధ్యాహ్నం 2గంటల నుండి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయబడినట్లు యంపిడివో నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. యంపిపి సోయంప్రసాద్ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు,సకాలంలో హాజరుకావాలని కోరారు.

## భట్టి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సంబరాలు



దమ్మపేట ఏజెన్సీ, జూన్ 10, ప్రభాతవార్త:

మధిర నియోజకవర్గ శాసన సభ్యులు, సీఎల్‌పీ నాయకులు భట్టి విక్రమార్క చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1000 కి. మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ ఎస్సీ జిల్లా కన్వీనర్ కందుల వెంకటేశ్వరరావు నివాసంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సె ల్ కన్వీనర్ తనగాల తిరుపతిరావు, చిలక శ్రీనివాసరావు, చిన్నంశెట్టి చిట్టిబాబు, పగడాల కృష్ణ, చినబాబు, కంటె కేశవ, రామబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలిపై కోతుల దాడి

అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

ఓ వృద్ధురాలిపై కోతులు దాడి చేసిన సంఘటన శనివారం మండల కేంద్రం అశ్వారావుపేటలో చోటు చేసుకుంది. అశ్వారావుపేట మేజర్ పంచాయతీ కార్యాలయానికి కూతవేటు దూరంలో గల గెస్టహౌస్ బజార్‌లో నివాసముంటున్న రిబ్కామ్మ(65) అనే వృద్ధురాలి ఇంట్లోకి కోతులు చొరబడ్డాయి. వాటిని ఆమె తోలేందుకు ప్రయత్నించగా అవి ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో ఆమె చేయి, కాలి భాగాలపై బలమైన గాయాలు కావడంతో కుటుంబీకులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# తెలంగాణలో కెసిఆర్ కుటుంబానికే లబ్ది: ప్రజాపంథా





అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:

నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు దశాబ్దాల కాలంగా పోరాడి, అమరుల త్యాగాలతో తెలంగాణ సాధిస్తే కెసిఆర్ కుటుంబం మాత్రమే బోగాలు అనుభవిస్తూ లబ్ది పొందుతుందని సిపిఐఎంఎల్ ప్రజాపందా పాల్వంచ డివిజన్ కార్యదర్శి జి ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినవిపత్రం అందజేశారు. ప్రజలు కోరుకున్న ఆశలు, ఆకాంక్షలు నెరవేరలేదని అయినా ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలు, ప్రజాస్వామ్య తెలంగాణ కావాలని పోరాడితే అవి ఏవి నెరవేరలేదన్నారు. ఈ కార్యక్రమంలో కంగాల కల్లయ్య, వాసం బుచ్చిరాజు, ధర్మల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో కాంగ్రెస్ క్విజ్ పోటీల ప్రచార రధం ప్రారంభం



అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

స్థానిక మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్ ప్రచార రధాన్ని మండల కేంద్రం అశ్వారావుపేటలో కాంగ్రెస్ నాయకులు శనివారం ప్రారంభించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నాయకులు ప్రచార రదాన్ని ప్రారంభించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ యువత, యుశవక్తిని మేలుకొలిపే దిశగా ఈ క్విజ్ పోటీలు ఉంటాయని కనుక జూన్ 18న జరిగే పరీక్షకు గాను 17వ తేదీ లోపు 7661899899 నెంబర్‌కు మిస్డ్ కాల్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జేష్ట సత్యనారాయణ చౌదరి, మొగళ్ళపు చెన్నకేశవరావు, సుంకవల్లి వీరభద్రరావు, దాసరి నాగేంద్రరావు, పొట్ట రాజులు, వేముల భారతి, రాంబాబు, నాగేంద్ర, బత్తిన పార్థసారధి, నారం కృష్ణ పాల్గొన్నారు.

## టిడిపి ఎస్సీ సెల్ సెక్రటరీగా రమాదేవి

అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ సెక్రటరీగా అశ్వారావుపేట మండలానికి చెందిన బొడ్డపాటి రమాదేవి నియామకం కాబడ్డారు. 40 సంవత్సరాల ప్రస్తానంలో మా కుటుంబం చేసినటువంటి సేవలను గుర్తించి నాకు ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఇచ్చినందుకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు దన్యవాదాలు తెలిపారు. టిడిపిలో పనిచేస్తున్నందుకు నాకు చాలా సంతోషంగా ఉందని, ఇటీవల జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో పోటీ చేయా స్వల్ప ఓట్లతో ఓడిపోవడం జరిగిందని అయినా పార్టీ నా సేవలు గుర్తించి కార్యదర్శి పోస్టు ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## పేటలో పీపుల్ మార్చ్ 1000కిలోమీటర్‌ల సంబరాలు



అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పీపుల్స్ మార్చ్ 1000కిలోమీటర్‌ల సంబరాలను ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బూసి పాండురంగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన సెంటర్‌లో ర్యాలీ నిర్వహించి స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. ఈ కార్యక్రమంలో బండారు మహేష్, ఎంపిటిసి వేముల భారతి, వగ్గెల అనసూర్య, మొద్దు మరియమ్మ, చల్ల రమాదేవి, పోలిశెట్టి కృష్ణకుమారి, బంగారు రాజు, సత్యనారాయణ, మోహన్, కృష్ణ, భాస్కర్‌రావు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేసీవోఏ క్లబ్‌లో ఎల్20 సమావేశం

కొత్తగూడెం, జూన్ 10 - ప్రభాతవార్త:

స్థానిక కేసీవోఏ క్లబ్‌లో ఆదివారం నాడు ఎల్ 20 సమావేశం నిర్వహించనున్నట్లు బీఎంఎస్ సింగరేణి కోల్‌మైన్స్ సంఘ్ కొత్తగూడెం రీజియన్ నాయకులు తెలిపారు. ఈ సమావేశానికి బీఎంఎస్ కోల్ సెక్టార్ ఇంచార్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి పాల్గొంటారన్నారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ (పా) బలరాం, సాయంత్రం 4 గంటల నుంచి సింగరేణి హెడ్డాఫీస్ నుంచి కేసీవోఏ క్లబ్ వరకు ర్యాలీ ఉంటుందని, సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు కేసీవోఏ క్లబ్‌లో ఎల్ 20 సమావేశం ఉంటుందని, బీఎంఎస్ కార్యకర్తలు, కార్మికులు, యూనియన్‌లకు అతీతంగా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలి



అశ్వారావుపేట రూరల్, జూన్ 10 ప్రభాతవార్త:

ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సిపిఐ ఆధ్వర్యంలో నేడు కొత్తగూడెంలో నిర్వహించ తలపెట్టిన ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ సలీమ్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నిర్వహించిన ప్రజాపోరుయాత్రలో గుర్తించి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళేందుకు ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున ప్రజాగర్జన సభకు నియోజకవర్గం నుండి వేలాదిగా తరలివెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గన్నెన రామకృష్ణ, సయ్యద్ రఫీ, నాగేంద్రబాబు, షేక్ నాగూర్, చీపుర్ల సత్యవతి, షేక్ దిల్సాద్, రిజ్వాన తదితరులు పాల్గొన్నారు.

# ధరణితో దళారులు కనుమరుగు

**-భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 10*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అమలులోకి తెచ్చిన ధరణి పోర్టల్‌తో నేడు రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరిందని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత ్యనారాయణలు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం కారేపల్లి వైఎస్ఎన్ గార్డెన్‌లో సుపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా



నిర్వహించారు కారేపల్లి మండల తాహాశీల్దార్ కోమటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎంతో మేలు చేసిందన్నారు. గతంలో భూమి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలంటే నానా ఇబ్బందులు పడేవారని నేడు దరణి పోర్టల్ రావటంతో నిమిషాల్లో రిజిస్ట్రేషన్ అవుతుందన్నారు. రైతులకు వారి భూములకు సంబందించి దరణి ద్వారా శాశ్వత పరిష్కారం సమకూరిందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించటంలో ప్రబుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అధికారులు సమర్దవంతంగా నిర్వహిస్తున్నారన్నారు.



ఇంతకుముందు భూములకు సంబందించి ఎలాంటి లావాదేవీలైన రెవిన్యూశాఖలో పనిచేసే అదికారులు సిబ్బంది చేతుల్లో ఉండగా ఇపుడంతా ఆన్‌లైన్‌లోనే జరుగుతుండటంతో తమకు తెలియకుండా ఏదీ జరగదనే దీమానిస్తుంద న్నారు. గతంలో లాగా అదికారుల చుట్టూ కాలళ్లు అరిగేలా తిరిగే పని లేకుండా సులువుగా రిజిస్ట్రేషన్ అవుతుండటంతో కర్షక లోకం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కృతజ్ఞతలు చెప్తుందన్నారు. మండల తాహాశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ధరణి పోర్టల్ అమలులోకి వచ్చిన తరువాత రైతులకు సంబందించి ఎన్నో భూ సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ధరణి పోర్టల్ రావడంతో నిమిష్టాల్లో రిజిస్ట్రేషన్ అవుతుందని ఏరోజు అంటే ఆ రోజు స్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసలు బాటు ఉందన్నారు. అంతేకాకుండా భూమి అమ్మినవారి పేరు మారి తమ పేరు మీద పట్టా పాస్ బుక్ ఏ అధికారి చుట్టూ తిరుగకుండానే మన అడ్రస్ వెతుక్కుని వస్తుందన్నారు మీ సేవలో దరఖాస్తు చేస్తే వెంటనే వాల్యు సర్టిపికెట్ వన్ బి వస్తుందన్నారు. సెల్ ఫోన్ చేతిలో ఉంటే ఎపుడైనా ఎక్కడైనా మన భూమి వివరాలను తెలుసుకోవచ్చని భూ విస్తీర్ణం, లోకేషన్ మ్యాప్ పొందవచ్చన్నారు ధరణి వల్లే భూ వివరాలు పొందటం సులువైందన్నారు ఈ కార్యక్రమంలో



వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సంత చైర్బన్ అడ్డగోడ అయిలయ్య, తోటకూరి పిచ్చయ్య అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు మాలోతు కిషోర్, భూక్యా విజయ, ఎంపిటిసి భూక్యా సోనీ జామ్లా, వాంకుడోతు నరేష్, రోశయ ్య, భూక్యా రాంకిషోర్‌నాయక్, యర్రబెల్లి రఘు, బానోతు వీరన్న (చక్రం), గుగులోతు రమేష్, జయరాజు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో పాల్గొన్న మదన్‌లాల్




*వైరా,జూన్10,ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ , మండలంలో శనివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. శబరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన కొణతాలపల్లి సుబ్బారావు, కోటేశ్వరి దంపతుల షష్టిపూర్తి కార్యక్రమంలో పాల్గొన్న మదన్‌లాల్ సుబ్బారావు, కోటేశ్వరి దంపతులను ఆశీర్వదించారు. పరుచూరి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆయన నూతన దంపతులు నాగనబోయిన నర్సింహారావు, సరిత దంపతులను ఆశీర్వదించారు. ముసలిమడుగులో జరిగిన వివాహ వేడుకల్లో కాటంరాజు, నవ్యలను ఆశీర్వదించారు. వీరి వెంట కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, మాదినేని ప్రసాద్, హనుమకొండ రమేష్, పాముల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసి తడికమళ్ళ నాగేశ్వరరావు, నర్వనేని నారాయణరావు, నర్వనేని శ్రీనివాసరావు, నల్లబోలు వెంకటరెడ్డి, చల్లా నర్సింహారావు, గుజ్జర్లపూడి దేవరాజు, కారుకొండ బోస్, బత్తుల లింగారావు, కొమ్ము సైదులు ఉన్నారు

## లక్ష్మయ్య భౌతికఖాయానికి నివాళులు అర్పించిన మాలోతు రాందాస్‌నాయక్

*వైరా,జూన్10,ప్రభాతవార్త:*

8వ వార్డులో కన్నెగంటి నగేస్ వారి బాబాయి కన్నెగంటి లక్ష్మయ్య మరణించిన వారి భౌతికఖాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు నియోజ కవర్గ పిసిసి సభ్యులు, వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్ నాయక్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో పట్టణ అధ్యక్షులు ఏదు నూరి సీతారావ ులు, పాలేటి నర్సిం హారావు, ఏదునూరి కోటయ్య, తాటి పుల్లయ్య, నారపోగు రవి ఉన్నారు.



## ఘనంగా షష్టిపూర్తి వేడుకలు



*వైరా,జూన్10,ప్రభాతవార్త:*

వైరా లయన్స్‌క్లబ్ సీనియర్ జిల్లా సభ్యులు లయన్ కొణతాలపల్లి సుబ్బారావు, కోటేశ్వరి దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైరా శబరి గార్డెన్ నందు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు లయన్స్ సభ్యులు రాజకీయ నాయకులు దంపతులను ఘనంగా సన్మానించారు. 60వ సంవత్సరంలో అడుగెడిగి షష్టిపూర్తి జరుపుకుంటున్న దంపతులు ఆదర్శ దాంపత్య జీవనానికి ఆలుమగల ప్రేమానురాగాలకు నిలువెత్తు నిదర్శనం కొణతాలపల్లి సుబ్బారా, కోటేశ్వరి దంపతులు అని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్2 ఎలక్ట్ నంబూరి మధుసూదనరావు, విజయరాణి దంపతులు అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, మణి దంపతులు, నూకల శ్రీనివాసరావు, వాణిశ్రీ దంపతులు, మాదినేని సునీత, దుర్గాప్రసాద్ దంపతులు, రాయపూడి వెంకటేష్, రజిని దంపతులు, వనమా విశ్వేశ్వరరావు, మణి దంపతులు, నాళ్ళ నాగేశ్వరరావు, నాగమల్లేశ్వరి దంపతులు, మిట్టపల్లి సత్యంబాబు, రాజ్యలక్ష్మి దంపతులు, పెరుమాళ్ళ కృష్ణమూర్తి, పద్మావతి దంపతులు, లయన్స్ సభ్యులుపెనుగొండ ఉపేంద్రరావు, చింతనిప్పు వెంకటేశ్వరరావు, కొత్తా వెంకటేశ్వరరావు, తోటకూర శ్రీకాంత్, లగడపాటి ప్రభాకర్, వుంద్రు శ్యామ్‌బాబు, కొణతాలపల్లి నగేష్, నాగేశ్వరరావు, అనుమోలు భాస్కర్‌రావు, రంగా సత్యనారాయణ, మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి నాగి, మిట్టపల్లి శ్రీనివాసరావు, పెనుగొండ రామారావు, కొప్పురావూరి వెంకటేశ్వరరావు, రంగా జనార్ధన్‌రావు, కట్టా కృష్ణార్జున్‌రావు దంపతులను సన్మానించి షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళా మెడల నుంచి పుస్తెల తాడు చోరీ

*బీబీనగర్, జూన్ 10 ప్రభాతవార్త*

మహిళా మెడలో నుంచి పుస్తెల తాడు అపహరించుకెళ్లిన సంఘటన శనివారం గూడూరు గ్రామంలో చోటు చేసుకుంది. దంతూరి వాణి మధ్యాహ్నం సమయంలో వీధుల్లో నడుచుకుంటూ వెళ్తుంది. గుర్తు తెలియని వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న 4 తులాల బంగారు పుస్తెల తాడు చోరీ చేసుకుని వెళ్లినట్లు తెలిపారు.




## కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 10*

దివ్యాంగులకు వెయ్యి రూపాయల పెన్షన్‌ను పెంచుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటన చేయడాన్ని హర్షిస్తూ శనివారం మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో దివ్యాంగులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్బంగా తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార ్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, తోటకూరి పిచ్చయ్య, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, బానోతు వీరన్న (చక్రం), మల్సూరు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఆర్దికంగా ఆదుకుంటున్న సిఎం రిలీఫ్ ఫండ్



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 10*

వైద్య అవసరాల నిమిత్తం ఎన్నో కుటుంబాలకు ఆర్దికంగా సిఎం రిలీఫ్ పండ్ చెక్కుల ద్వారా ప్రబుత్వం ఆదుకుంటుందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్ అన్నారు. మండల పార్టీ కార్యాలయంలో గేటుకారేపల్లికి చెందిన ఎర్రా వెంకన్నకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వైరా శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ ఆదేశానుసారం మండలంలో అనేక కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్దిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు వైద్య అవసరాల నిమిత్తం ప్రవేటు ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న వాటికి సంబందించి ప్రభుత్వం కొంత మేర ఆర్దికంగా ఆదుకుంటుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తోటకూరి పిచ్చయ్య, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాసరావు, బానోతు వీరన్న (చక్రం), మల్సూరు, తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నరికిన వ్యక్తులపై కేసు నమోదు

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 10*



అటవీ భూమిలో మొక్కలు నరికిన వ్యక్తులపై పిడి యాక్టు కింద కేసు నమోదు చేసినట్లు కారేపల్లి పుష్పాల రామారావు తెలిపారు. మండల పరిధిలోని ఊటుకూరు అటవీ ప్రాంతం ఎర్రబోడు సమీపంలో గల రిజర్వ్ ఫారెస్టులో బుదవారం రాత్రి అక్రమంగా ప్రవేశించి మాణిక్యారం, ఎర్రబోడులకు చెందిన భూక్యా రమేష్, జాటోతు హరికిషన్, కాంపాటి రమేష్,రాయల మహేష్‌లతతో పాటు మరికొంతమంది మహిళలు మొక్కలు నరికారని బీట్ ఆఫీసర్ సైదా పిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసినట్లు చె ప్పారు.

# రైతుల రక్షణ కవచం "ధరణి":సండ్ర

**- ఏరుగట్ల గ్రామంలో 60 మందికి పట్టాలు పంపిణీ- లక్కినేని కుటుంబాన్ని అభినందించిన ఎమ్మెల్యే సండ్ర**



*పెనుబల్లి, జూన్ 10, ప్రభాతవార్త*

రైతులకు సంబంధించిన భూముల వివరాలు ధరణిలో ఉండటం వలనే రైతులకు రైతుబంధు అందుతుందని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని ఏరుగట్ల గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన 60 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో సండ్ర మాట్లాడుతూ ధరణి అంటే రైతుల భూములకు రక్షణ కవచం అని అన్నారు. ఏరుగట్ల గ్రామంలో 1960వ సంవత్సరం నుండి రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల మధ్య రైతులకు సంబంధించిన వివరాలు తెలియక సంవత్సరాల తరబడి నోచుకోని సమస్యను పరిష్కరించడం జరిగిందని, అలాగే 110 ఎకరాల భూమిని రైతులకు పంచాల్సి ఉందని, త్వరలో రైతులకు పట్టాలు అందిస్తామని తెలిపారు. ఏరుగట్ల గ్రామంలో 1960 సంవత్సరం నుండి నోచుకోని సమస్య గ్రామానికి చెందిన ఎంపిపి కుటుంబం అయిన లక్కినేని జోగారావు, లక్కినేని వినీల్, లక్కినేని అలేఖ్య కృషి మూలంగా సమస్య పరిష్కారం అయిందని అలాగే ఈ సమస్యను పరిష్కరించడానికి కృషి చేసిన జిల్లా కలెక్టర్ గౌతమ్, ఆర్‌డిఓ సూర్యనారాయణ, తహశీల్దార్ రమాదేవిలను ఎమ్మెల్యే అభినందించారు. అలాగే గ్రామంలో సుమారు రూ. 1.20 కోట్లతో సిసి రహదారులు నిర్మించడం జరిగిందని, రైతు వేదిక, కళ్యాణ మండపం, అంగన్‌వాడీ భవనం తదితర భవనాలను నిర్మించడం జరిగిందన్నారు. ఒకప్పుడు అభివృద్ధి కోసం నోచుకుని ఏరుగట్ల గ్రామం 4 సంవత్సరాలలో ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గ్రామం అభివృద్ధి చెందటానికి కారణం ఎంపిపి లక్కినేని అలేఖ్య పట్టుదల అని ఆమెను అభినందించారు. రాష్ట్రంలో సుమారు 5 లక్షల కోట్ల రూపాయల సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వం అందియనుందని, దివ్యాంగులకు పెన్షన్ రూ. 4.11 వేల రూపాయలకు పెంచటం కేసీఆర్‌కే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య, ఆర్‌డిఓ సూర్యనారాయణ, ఎంఆర్వో రమాదేవి, ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిపి సలహాదారులు లక్కినేని వినీల్, జిల్లా సీనియర్ నాయకులు లక్కినేని జోగారావు, గ్రామ సర్పంచ్ లక్కినేని విమలాదేవి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కనగాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జనకు సింగరేణి కార్మికులు తరలిరండి




*సత్తుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*

కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో నేడు సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన ప్రజా గర్జన సభకు సింగరేణి కార్మిక వర్గం ఎర్రచొక్కా , హెల్మెంట్ ధరించి వేలాదిగా తరలి వచ్చి ఈ సభను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు మిరియాల రంగయ్య, సింగ్ నర్సింహారావు, దమ్మాలపాటి శేషయ్యలు పిలుపునిచ్చారు. సత్తుపల్లి జేవీఆర్, కిష్టారం, సింగరేణి ఓపెన్‌కాస్టు, సమంతా క్యాంపుల్లో సీపీఐ ప్రజా గర్జన ప్రచార సభను శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్స్‌గా విభజించి కార్మికుల మెడపై కత్తి పెట్టిందని, సింగరేణిని ప్రైవేటీకరించడం కోసందేశంలో 40 బొగ్గు బ్లాక్‌లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడం జరిగిందని, అందులో భాగంగా సత్తుపల్లి ఓసీ -3 ని కూడా ప్రైవేటీకరించాలనే ప్రయత్నం చేస్తున్నారని వారు విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు పోడు భూములకు పట్టాలివ్వాలని, పేదలకు గృహలక్ష్మి పథకం కింద రూ.10 మంజూరు చేయాలని, దళిత బంధు, బీసీ బంధు, ఉపాధి హామీ తదితర సమస్యలను పరిష్కరించాలని నర్సింహారావు, రంగయ్య, శేషయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో నిర్వహించే సభకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి బి. రాజా,

రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, సీపీఐ నాయకులు కె. నారాయణ, బాగం హేమంతరావు, సిని విప్లవ గేయ రచయిత వంతేమాతరం శ్రీనివాస్, ప్రజా గాయకుడు గోరేటి వెంకన్న ,తదితర సీపీఐ జాతీయ రాష్ట్ర, జిల్లానాయకులు పాల్గొంటున్నారని ప్రజా గర్జన సభకు తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దుండు ఆదినారాయణ, కొత్తగూడెం బ్రాంచ్ సింగరేణి కాలరీస్ వ ర్కర్స్ యూనియన్‌కార్యదర్శి వీరస్వామి, సుధాకర్, నర్సింహారావు, ఘట్టయ్య, జేవీఆర్‌ఓసీ ఫిట్ సెక్రటరీ ధార భీమయ్య, ఏఐటీయూసీ నాయకులు ఎన్. రామకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి యోబు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమా - ధరణి భరోసా

### మధ్య దళారి వ్యవస్థకు స్వస్తి : ఎంపీపీ

*సత్తుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ భూముల క్రయ విక్రయాలు, పట్టాదారు పాస్ పుస్తకాలు విషయంలో రైతులు మధ్య దళారుల భారిన పడకుండా ధరణి పోర్టల్ ద్వారా రైతులు నేరుగా కార్యాలయానికి వచ్చి పాస్ పుస్తకాలు పొందే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సుపరిపాలనా దినోత్సవాన్ని మండలంలోని గంగారం రైతు వేధిక వద్ద తహసీల్దార్ పి. శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. గతంలో రిజిస్ట్రేషన్ కావాలంటే లక్షలలో ఖర్చు చేసినా డాక్యుమెంట్లు మాత్రమే వచ్చేవని, ప్రభుత్వం ధరణి పోర్టల్ ఏర్పాటు చేసిన తరువాత 15, 20 నిమిషాలలో ఎక్కడా ఖర్చు చేసే పనిలేకుండా వెంటనే పాస్ పుస్తకం ఇస్తున్నారని, దీని ద్వారా రైతుకు రైతుబంధు, రైతు భీమా వర్తిస్తుందని ఆమె అన్నారు. ధరణిలో రైతు వివరాలు నమోదు చేస్తే తన వేలిముద్ర వేస్తే తప్ప ఇతరులకు మారే అవకాశం లేదని, మధ్య వర్తులు, దళారుల ప్రమేయం లేకుండ స్వస్తి పలికిందన్నారు. రైతు భీమా కోసం ప్రభుత్వం ఒకొక్క రైతుకు రూ. 4200 చెల్లించి ప్రమాద వశాత్తు రైతులు చనిపోతే రూ. లక్షల బీమా ఆయా కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తుందని ఆమె అన్నారు. దరణి పోర్టల్ వల్ల 99 శాతం రైతుల సమస్యలు పరిష్కారమయ్యాయని, మండలంలోనే అతి పెద్ద రెవెన్యూ బేతిపల్లిలో ఎవరి నుంచి అప్లికేషన్ తీసుకోకుండా 3 వేల ఎకరాలను సుమోటూగా తీసుకొని రైతులకు రూ.400 ఎకరాలకు పాస్ పుస్తకాలు ఇచ్చామని



తహసీల్దార్ శ్రీనివాసరావు అన్నారు. ఇంకా రైతులకు ఎమైనా సమ్యలు ఉంటే తాము అన్ని వేళలా అందుబాటులో ఉన్నామనికార్యాలయానికి ఎప్పుడు వచ్చినా పనులు పూర్తి చేసి పెట్టేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, సర్పంచ్‌లు మందపాటి శ్రీనివాసరెడ్డి, బేతిని వెంకట శ్రీనివాసరావు, పాలకపాటి శ్రీనివాసరావు, రైతులు దుగ్గిరాల రవి, పుల్లారావు, చావా కోటేశ్వరరావు, ఎం. వెంకటేశ్వరరావు, ఏఓ శ్రీనివాసరావు, ఆర్ఐలు నరేష్, జాన్‌మియా, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండూరు సుధాకర్



*కల్లూరు, జూన్ 10 ప్రభాతవార్త*

మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో రెడ్డి వెంకటేశ్వరరావు (లేటు) - పద్మావతి కుమారుడు రెడ్డి రామారావు, మౌనిక దంపతులను కొండూరు సుధాకర్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ మోహన్ నాయక్, మండల నాయకులు యాసా వెంకటేశ్వరరావు, కస్తాల నరేందర్, ఏనుగు సత్యంబాబు, కెవిఆర్ బండి వీరబాబు, ఉబ్బన శ్రీనివాసరావు, చందు, అభిలాష్, నాగరాజు, నాగేశ్వరరావు, ఇంటి శివ, శ్రీనివాసరావు, నోటి కృష్ణారెడ్డి, గ్రామ నాయకులు శీనన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని కుమ్మర వృత్తి దారులు వినియోగించుకోండి

### ఆ సంఘం రాష్ట్ర కోశాధికారి నమిలికొండ ప్రభాకర్

*సత్తుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులాలకు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రూ. 1 లక్ష ఆర్థిక సహాయాన్ని కుమ్మరి వృత్తి దారులంతా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలంగాణ కుమ్మరి సంఘం 880/ 2014 రాష్ట్ర కోశాధికారి నమిలికొండ ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని కులాల వృత్తి దారులకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించి వారి జీవనోపాధికి సహాయం అందించడం ఎంతో వెలకట్టలేని విషయమని ఈ అవకాశాన్ని రాష్ట్రంలోని కుమ్మరి వృత్తి దారుల బృంధం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం పొందడానికి జూన్ 6 నుండి 20 వరకు ప్రభుత్వంమీ సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తుందని దరఖాస్తుతో పాటు ఆధాయ, కుల దృవీకరణ పత్రాలను సబ్మిట్ చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ ఆర్థిక సహాయంతో వృత్తి సుస్థిరతతో ఆర్థిక స్వాలంబన దిశగా తమ నైపుణ్యాన్ని పెంచుకొని చేతి వృత్తిదారులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభాకర్ కోరారు.

### గుర్తింపులేని నారాయణ, శ్రీ చైతన్య సంస్థలను మూసివేయండి

*సత్తుపల్లి, జూన్ 10, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలో గత కొంత కాలం నుంచి ప్రభుత్వ గుర్తింపు లేకుండా విద్యాశాఖ అ ధికారులను బురిడీ కొట్టించి ఆంధ్రాలో చదివిన విద్యార్థుల చేత ఇక్కడ పరీక్షలు రాయించి అత్యధిక మార్కులు సాధించామంటూ విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలను మూసివేయాలని సత్తుపల్లి మండల విద్యాశాఖ అధికారి రాములుకు ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యం వినతిపత్రం అందజేశారు. ఆంధ్రాలో చదివిన విద్యార్థినికి ఇటీవల జరిగిన పదవతరగతిలో 10 జీపీఏ రావడంతో పాటు, పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌లో 7వ ర్యాంకు రావడంపై అది తమ ఘనత అని ప్రచారం చేసుకుంటున్న సూర్య స్కూల్‌పై ఎంఈఓకు ఫిర్యాదు చేశారు. 10వ తరగతి వరకు పక్క రాష్ట్రమైన విజయవాడ, గుడివాడ తదితర ప్రాంతాలలో కార్పొరేట్ పాఠశాలలో చదివిన విద్యార్థులను సత్తుపల్లిలో పరీక్షలు రాయించి వారికి వచ్చిన ర్యాంకులను తమ ఘనతగా పై పాఠశాలల వారు ప్రచారం చేసుకోవడం విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేయడమేనని అన్నారు. తల్లిదండ్రులను మోసం చేస్తున్న నారాయణ, శ్రీ చైతన్య విద్యా సంస్థలను వెంటనే మూసి వేయాలని ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాలలు పుణ ప్రారంభం అయిన వెంటనే సత్తుపల్లిలో గుర్తింపు లేని విద్యా సంస్థలకు తాళం వేస్తామని ఎంఈఓ రాములు విద్యా సంస్థలకు చెప్పారు.

# రైతుల మేలు కోసమే ధరణి పోర్టల్ ఏర్పాటు: కందాళ

### -సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన దివ్యాంగులు

*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:* రాష్ట్ర ప్రభుత్వం రైతుల మేలు కోసమే ధరణి పోర్టల్ ఏర్పాటు చేసిందని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అధికారులు





తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చెప్పారు. గ్రామాలలో చిన్న చిన్న భూసమస్యలు ఏమైనా ఉంటే అందుకు సంభందించిన వారి వద్దకు రెవెన్యూ అధికారులు వెళ్ళి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన చెప్పారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని రైతు వేదిక సందు మండల రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో సుపరిపాలన దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా బైరవునిపల్లి గ్రామంకు చెందిన 40ఎకరాలు ప్రభుత్వ స్థలాన్ని ఆక్వా కల్చర్ క్రింద 120 మంది లబ్దిదారులకు పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పట్టాదారు పాసుపుస్తకాలను అందచేసారు. అలాగే, కుల, ఆదాయ సర్టిఫికెట్‌లను ఆయన పంపిణీ చేసారు. రూ.3,116లు ఉన్న పెన్షన్‌కు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.వెయ్యిలు పెంచడం పట్ల దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్రపటంకు దివ్యాంగుల సేవా సమితి అధ్యక్షుడు పసుపులేటి చలమయ్య నాయకత్వంలో దివ్యాంగులు పాలాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు



డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల బిఆర్‌ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి వాజిద్, కొండా కనకప్రసాదు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లిఖార్జునరావు, చాగంటి మధుసూదనరావు, కోదాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు వరి సాగుపై రైతులు అవగాహన అలవర్చుకోవాలి

### ఏవో తారాదేవి

*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:* ముందస్తు వరి సాగుపై రైతులు అవగాహన అలవర్చుకోవాలని ఏవో బి.తారాదేవి, తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి కోరారు. కామేపల్లి రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు వరి సాగుపై రైతులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో వారు పాల్గొని ప్రసంగించారు. ముందస్తు సాగుపై పలు





సలహాలు, సూచనలు చేశారు. వాతావరణంలో మార్పుల వలన వరి పంట కోత సమయంలో ఈదురు గాలులు, అకాల వర్షాలు, వడగండ్ల వానలు కురిసి రైతులకు అపార నష్టాన్ని కలుగజేస్తున్నాయని, వరి పంటలు కాపాడుకునే ఏకైక మార్గం ముందస్తుగా వరి పంటను సాగు చేయడమే అన్నారు. వానాకాలం దీర్ఘకాలిక రకాలను మే 25 నుంచి జూన్ 5లోపు, మధ్య కాలిక రకాలను జూన్ 15లోపు, స్వల్ప కాలిక రకాలను ఈ నెల 25లోపు నారుమళ్ళను విత్తుకున్నట్లయితే అక్టోబర్ 3వ వారం నుంచి నవంబర్ మొదటి వారం వరకు వరి కోతలను పూర్తి చేసుకొని, యాసంగి వరిని, అదే విధంగా ఆరుతడి పంటలను సకాలంలో సాగు చేసుకోవడానికి వీలుంటుందని తెలిపారు. దమ్ము చేయకుండా నేరుగా వరి విత్తుకోవడం ద్వారా వారం నుంచి 10రోజుల ముందుగా వరి కోతలను పూర్తి చేసుకోవచ్చుని, యాసంగిలో వరి సాగుకు స్వల్ప కాలిక రకాలు ఎంచుకొని నారుమళ్ళను నవంబర్ 15 నుంచి 20 మధ్యలో ఎత్తుకోవాలని, దీని వల్ల మార్చి నెలాఖరు నుంచి ఏప్రిల్ మొదటి వారంలో పంటలు కోతకు వచ్చి పంట అకాల వర్షాల భారిన పడకుండా ఉంటుందని అన్నారు. ఏదైనా కారణాల వల్ల వానాకాలం నాట్లు ఆలస్యమైనప్పుడు వరి నారుమడి పోసిన ప్రాంతంలో నాట్లు చేపట్టకుండా పచ్చిరొట్ట ఎరువులను సాగు చేసుకోవచ్చు అన్నారు. దీని ద్వారా యాసంగి నార్లు లేక నాట్లు సరైన సమయంలో చేపట్టుకోవచ్చుని పేర్కొన్నారు. ఆయా అంశాలను దృష్టిలో పెట్టుకొని సకాలంలో నాట్లు వేసుకొని అకాల వర్షాల నుంచి పంటలను కాపాడుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీఎస్‌వో బి.సైదులు, పీఎసీఎస్ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, తాళ్ళగూడెం ఎంపిటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఊట్కూరు గ్రామ రైతుబంధు కో ఆర్డినేటర్ కొనకంచి శంకర్‌రావు, ముచ్చెర్ల రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఆత్మ డైరెక్టర్ రామ్మూర్తి, రైతులు యుగంధర్‌రెడ్డి, ఆదిశేషగిరిరావు, రాయల ఉపేందర్, అజ్మీరా రాజు, కామేపల్లి గ్రామ ఉప సర్పంచ్ అర్జున్, రామకృష్ణపురం సర్పంచ్ జరపల రామారావు, వడియాల కృష్ణారెడ్డి, అజ్మీర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీడియన్‌లలో ప్లాంటేషన్ చేపట్టండి

### -బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా
### -నగరంలోని పలు ప్రాంతాలలో క్షేత్రస్థాయి

*ప్రభాతవార్త-పోచమ్మమైదాన్* సెంట్రల్ మీడియన్‌లలో ప్లాంటేషన్ చేపట్టాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని పోచమ్మమైదాన్ దేశాయిపేట లక్ష్మి టౌన్షిప్, ధర్మారం గ్రాండ్ ఎంట్రెన్స్ ఏరియా, వెంకట్రామా జంక్షన్, రైల్వే స్టేషన్, నాయుడు పెట్రోల్ పంపు, ఉర్సు రంగలీల మైదానం, పురావస్తు ప్రదర్శనశాల, ఖుష్ మహల్ ప్రాంతాలలో కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుధ్యాన్ని, సెంట్రల్ మీడియాన్‌లలో ప్లాంటేషన్‌లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. కమిషనర్ ధర్మారం నుండి చింతల్ ప్లైఓవర్, నాయుడు పెట్రోల్ పంపు జంక్షన్ ప్రాంతాలలో ప్లాంటేషన్‌తో పాటు గ్యాప్ ఫీల్లింగ్స్ పూర్తి చేసి ఆయా ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని, ఖుష్ మహల్ ఏరియాలో ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, ఖీలా వరంగల్‌తో పాటు వెంకట్రామ జంక్షన్ నుండి చింతల్ ప్లైఓవర్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి ఎస్ఎన్ఎం క్లబ్ జంక్షన్ వరకు వెంకట్రామ జంక్షన్ నుండి గోపాలస్వామి ఆలయం వరకు మొక్కల పెంపకం చేపట్టడంతో పాటు గ్యాప్ ఫిల్లింగ్స్ పనులు పూర్తి చేయాలని, ధర్మారం గ్రౌండ్ ఎంట్రెన్స్ ప్రాంతంలో పిచ్చి మొక్కలను తొలగించాలని, ఉర్సు ఎస్టిపిలో మిగిలిన పనులు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీఎస్‌బిపాస్ క్రింద భవన నిర్మాణ అనుమతుల నిమిత్తం వాల్ మార్ట్, ఉర్సు, హంటర్ రోడ్డు ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రషీద్, సిఎంహెచ్ ఓ.డా.రాజేష్, ఓ శ్రీనివాస్ రావు, ఎస్ఈలు ప్రవీణ్ చంద్ర ఉన్నారు.




## విద్యుత్‌షార్టు సర్క్యూట్‌తో ప్రయివేట్ స్కూల్ బస్సు దగ్ధం



*నేలకొండపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:* నేలకొండపల్లి గ్రామంలోని పాత బస్టాండ్ వద్ద శనివారం విద్యుత్‌షార్టు సర్క్యూట్‌తో ప్రయివేట్ స్కూల్ బస్సు దగ్ధమైంది. కోదాడకు చెందిన తేజ టాలెంట్ స్కూల్ బస్సు పెళ్ళి బృందంతో ఖమ్మంలోని ముస్తఫానగర్‌లో ఒక పెళ్ళి రిసెప్షన్‌కు వెళ్ళి తిరిగి వస్తుండగా నేలకొండపల్లి గ్రామం వద్దకు రాగానే ఈ అగ్ని ప్రమాదంకు గురైంది. ఈ సమయంలో బస్సులో 30మంది పెళ్ళి బృందం సభ్యులు ఉన్నారు. బస్సులో మంటలు రావడాన్ని గమనించిన బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి బస్సులోని పెళ్ళి బృందంను వెంటనే బస్సులోంచి దింపి వేరే బస్సులో పంపించి వేసాడు. దీంతో ఎవ్వరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామ శివారులో ఈ ప్రమాదం జరగటంతో చుట్టు ప్రక్కల వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. పోలీసులు సంఘటనా స్దలంకు చేరుకుని మంటలను ఆర్పి వేసారు. సమయానికి స్దానికంగా ఫైర్ ఇంజన్ లేకపోవడం గమనార్హం.

## ధరణి పోర్టల్ ద్వారా రైతులు, ప్రజలకు మెరుగైన సేవలు




*కామేపల్లి, జూన్ 10 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కామేపల్లి రైతు వేదికలో శనివారం తెలంగాణ సుపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణలో పాలన సంస్కరణలు అంశంపై ప్రజలకు, రైతులకు, ఉద్యోగులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు. ప్రభుత్వ పాలన ప్రజలకు మరీంత చేరువ చేయడం కోసం అత్యంత సంస్కరణలు అమలు చేసిందని అన్నారు. ఏకకాలంలో వివిధ స్దాయిలోని పాలన విభాగాల పునర్విభజన




చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో బి.తారాదేవి, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్‌లు ఎ.మౌనిక, ఎస్ కె అక్బర్‌అలీ, సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరావు, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, ఆర్‌కెపురం సర్పంచ్ జర్పల రామారావు, ఎంపీఎస్‌వో బి.సైదులు, ఊట్కూరు గ్రామ రైతుబంధు కో ఆర్డినేటర్ కొనకంచి శంకర్‌రావు, ముచ్చెర్ల రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్ కాకర్ల వెంకటేశ్వర్లు, ఆత్మ డైరెక్టర్ రామ్మూర్తి, రైతులు యుగంధర్‌రెడ్డి, ఆదిశేషగిరిరావు, రాయల ఉపేందర్, అజ్మీరా రాజు, కామేపల్లి గ్రామ ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్, వడియాల కృష్ణారెడ్డి, అజ్మీర శంకర్, రైతులు, ప్రజా ప్రతినిధులు, రెవిన్యూ సిబ్బంది, విఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.



శ్రీమతి శ్రీ జాగు వెంకటరత్నం
రీజనల్ మేనేజర్, వార్త దినపత్రిక
రామతులసి దంపతులకు
25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బట్టు శ్రీనివాస్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రైం బ్యూరో



శ్రీమతి శ్రీ జాగు వెంకటరత్నం
రీజనల్ మేనేజర్, వార్త దినపత్రిక
రామతులసి దంపతులకు
25వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు
రుద్ర కుమార్-రాజ్యలక్ష్మి
వార్త చర్ల రిపోర్టర్
లౌప్రీత్ సాయి - లౌత్విక్ సాయి



శ్రీమతి శ్రీ జాగు వెంకటరత్నం-రామతులసి దంపతులకు
రీజనల్ మేనేజర్, వార్త దినపత్రిక
25వ వివాహ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
రాసాల నరసయ్య
వార్త భద్రాచలం టౌన్ రిపోర్టర్
బోనాల నర్సింహరావు
వార్త భద్రాచలం క్రైం రిపోర్టర్
సొల్లేటి శ్రీశ్రీ
వార్త భద్రాచలం అర్బన్ రిపోర్టర్
లలిత జ్యోతి
వార్త కల్చరల్ రిపోర్టర్
కోనూరు రుద్రకుమార్
వార్త చర్ల రిపోర్టర్
గోడపర్తి రాంబాబు
వార్త బూర్గంపాడు రిపోర్టర్
అజ్మీరా వెంకట రాములు
వార్త సారపాక రిపోర్టర్
కర్రి సురేష్ కుమార్
వార్త దుమ్ముగూడెం రిపోర్టర్
సోల్లేటి విమల్
వార్త భద్రాచలం ఆపరేటర్